
8వ పేజీలో...

# నేటి నుంచి గణపతి ఉత్సవాలు

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 07, సెప్టెంబర్ 2024 16 పేజీలు

# రైతాంగానికి.. అండగా ఉంటాం



**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** రైతును పూజిస్తే దేవున్ని పూజించినట్లేనని అటువంటి రైతుకు ఏ కష్టం వచ్చినా ప్రతి ఒక్కరు అండగా నిలవాల్సిన అవసరం ఉందని అందుకు నరేంద్రమోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. వరదలకు పంటలు దెబ్బతిన్నాయి. రోడ్లు ధ్వంసం అయ్యాయి. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. పలువురు మృత్యువాత పడ్డారు. ఈ నేపథ్యంలో ఆయన కేంద్ర సహాయ మంత్రి సంజయ్‌కుమార్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో కలిసి ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం పాలేరు మెయిన్ కెనాల్ గండిపడటంతో దెబ్బతిన్న ఖమ్మం సూర్యపేట జాతీయ రహదారిని నాయకన్‌గూడెం వద్ద పరిశీలించారు. పంట పొలాలను పరిశీలించి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

గండిపడిన పాలేరు కెనాల్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. పాలేరులో శుక్రవారం జవహర్‌లాల్ నెహ్రూ నవోదయలో ఏర్పాటు కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ పాల్గొని రైతుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరదలే ఏ మేరకు నష్టాన్ని చేశాయో కేంద్ర మంత్రులకు రైతులు వివరించి కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ మాట్లాడుతూ భారీ వర్షాలకు జరిగిన నష్టాన్ని పరిశీలించడం జరిగిందని సాగులో ఉన్న పంటలు తీవ్రంగా నష్టాన్ని మిగిల్చాయని, రైతుల కన్నీటిని

వివరాలు 2 లో..




**రైతును పూజిస్తే... దేవుణ్ణి పూజించినట్లే..!!**

**కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్**

**వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు తుమ్మల, పొంగులేటి**



# కారుకొండ బౌద్ధ ధ్యాన మందిరాలను అభివృద్ధిలోకి తెస్తాం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 6 – ప్రభాతవార్త:** కారుకొండ గుట్టలపై ఉన్న ప్రాచీన కాలం నాటి బౌద్ధ ధ్యాన మందిరాలను అత్యంతసుందరంగా తీర్చిదిద్ది, పర్యాటక కేంద్రంగా మార్చేందుకు చర్యలు చేపడతామని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం మండలంలోని కారుకొండ గుట్టలపై ఉన్న బౌద్ధ ధ్యాన మందిరాలను ఆయన సందిర్శంచారు.

# రింగ్‌బండ్‌కి.. వర్కార్డర్ లేదట

## టెండర్ లేని హడావిడి పనులపై విమర్శలు

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**
నీటిపారుదల శాఖ ప్రస్తుతం గందరగోళ పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నది. ఏ ముహూర్తాన పెదవాగు ప్రాజెక్ట్ గంగలో కలిసిపోయిందో గానీ..ఆ క్షణం నుంచీ అంతకుముందునుంచే నివురుగప్పి ఉన్న అంతర్గత మనస్పర్ధలు ఒకటొకటే వీధినపడుతున్నట్లు

- అత్యవసరమనుకుంటే ఒరిగిందేమిటని నిలదీతలు
- విమర్శలపాలవుతున్న పెదవాగు మరమ్మతులు
- తూములే శిథిలమైనప్పుడు ఇవేం నిర్ణయాలు
- పెదవాగులో తాజా ప్రయోగాలు విఫలమేనా
- రూ.3.50కోట్లు వృధాఅయినట్లేనా
- మంత్రి సమీక్షలో బయటపడ్డ ఇంజనీర్ల మనస్పర్ధలు
- ఆ అధికారి సెలవుపై ఎందుకు వెళ్ళారు
- సీతారామా లిఫ్ట్ పనుల్లో బయటపడుతున్న డొల్లతనం
- నీటిపారుదల శాఖలో గందరగోళం

2 లో..



బోగందాని చెర్వు సమీపంలో సీతారామా కాలువల దుస్థితి



16 లో..

# ముంపు ప్రాంతాల్లో పర్యటించిన విహెచ్

## బాధితులకు అండగా ఉంటామని హామీ

16 లో..

# వరద ప్రభావిత ప్రాంతాల్లో అదనపు కలెక్టర్ విస్తృత పర్యటన

# రింగ్‌బండ్‌కి వర్కార్డర్ లేదట

(మొదటి పేజీ తరువాయి..)

స్పష్టంగా కనిపిస్తున్నది. మొన్నీమధ్యన రెవెన్యూమంత్రి అశ్వారావుపేటలో నిర్వహించిన సమీక్షలో ఇది పరాకాష్టకు చేరిందనేది బహిరంగ రహస్యం. ఓ సీనియర్ అధికారి తన కింది ఇంజనీర్‌ని మంత్రి ముందరే మందలించడం గమనార్హం. శాఖాపరంగా కుమ్ములాటలకు ఇది అద్దంపడుతున్నదనే భావన అందరిలోనూ కలుగుతున్నది. దీనికి సంబంధించి లోతుగా పరిశీలిస్తే చాలా విషయాలు చర్చనీయాంశమవుతున్నాయి. అవేంటో పరిశీలిద్దాం.

**ఆ అధికారి ఆగ్రహానికి కారణమేమి ?**

మంత్రి సమక్షంలో ఆ అధికారి తన కిందివారిపై ఆగ్రహం వ్యక్తం చేయడానికి ఖచ్చితమైన కారణాలను మనం చెప్పలేంగానీ..,జూలై 18 నుంచీ జరుగుతున్న పర్యవసానాలతో తాజా సన్నివేశాన్ని పోల్చి చూసినప్పుడు..పెదవాగు విధ్వంసం చిచ్చుపెట్టిందనే అందరూ అనుకుంటున్నారు. ఈ దుర్ఘటన నిజానికి మానవతప్పిదమో..లేక ప్రకృతి వికృత రూపమో స్పష్టం కానప్పటికీ..,ఇందుకు అశ్వారావుపేట డిఇఇ,ఎఇ లతో పాటుగా ఇఇ-ఎస్ఇ లను కూడా బాధ్యుల్ని చేస్తూ వారిని సస్పెండ్ చేసేస్తున్నామంటూ ప్రభుత్వం ఆ మొదటి వారం రోజుల్లో నానా హడావిడి చేసింది. నలుగురు ఇంజనీర్లపై ఇలాంటి చర్యలకు ముందుకొచ్చారంటే..,పెదవాగు ప్రాజెక్ట్‌ని వీళ్ళే చేతులారా పోగొట్టారని సర్కార్ లేదా రాష్ట్ర ఇరిగేషన్ అంగీకరించినట్లే కదా. సరే దీన్ని కాస్త పక్కన పెడితే ఆ మొదటి వారం రోజులూ "ధూంధాం" అన్నారు. ఇంకేముంది ఈ నలుగురూ ఇంటికిపోవాల్సిందేనని ప్రకటనలు గుప్పించారు. అంతపెద్ద వరద ఒక్కసారిగా వచ్చిపడ్డప్పుడు ఎవరూ చేసేదేం ఉండదు. ఇది మానవతప్పిదమని కూడా వెంటనే తీర్పులివ్వడం కూడా సరికాదు. కానీ డిపార్ట్‌మెంట్ నడవడిక అలాంటి అభిప్రాయాల్ని ఆయకట్టు రైతుల్లో కల్గించింది. తీరా ఏం చేసింది. ఎవరిమీదా చర్యలు తీసుకోలేదు. తీసుకోవాలని మేం అనడం లేదు. రైతులకు ఇలాంటి భావాలు కల్గించి ఆ విషయాన్ని వదిలేస్తే ఇదే విషయం మీద ఆయకట్టు రైతులు మొన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. అంటే ప్రాజెక్ట్ తెగిపోయిన కొత్తలో రైతుల్లో కోపం ఉంటుంది కాబట్టి, క్రమేపీ అది చల్లబడ్డాక అంతా మరచిపోతారులే అనే ధీమాతో ఇలా చేశారా అని కూడా వాళ్ళు వ్యాఖ్యానించారు. ఈ పర్యవసానం మాత్రం ఆయకట్టు రైతుల్లో ఇరిగేషన్ అధికారుల పట్ల ఆగ్రహాన్ని తెప్పిస్తున్నది. ఈక్రమంలోనే ఇక్కడో ముఖ్యమైన అంశాన్ని చెప్పుకోవాలి. అదేమంటే..అశ్వారావుపేట డిఈఈ-ఎఇ లపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తీసుకోవాలని అనడం లేదుకూడా. కానీ వీళ్ళు విధుల్లో ఉన్నప్పుడు పెదవాగు రింగ్‌బండ్ పర్యవేక్షణ వీళ్ళిద్దరికి అప్పగించకుండా మరో అధికారిని అరువు తెచ్చిపెట్టడం కూడా శాఖాపరంగా మనస్పర్థలకు దారితీసిందనే విమర్శ ఆ శాఖలోని కొందరు పేరు చెప్పడానికి ఇష్టపడని వారి ద్వారానే వ్యక్తమవుతున్నది. సీతారామలిఫ్ట్ మీద పనిచేసేవారికి అదనపు బాధ్యతలు అప్పగించడం మూలంగా రెంటిమీదా ప్రభావం చూపుతుందనే భావనలున్నాయి. ఈ చర్యే అధికారులమధ్య చిచ్చుపెట్టిందంటున్నారు. ఒకటొకటి బాగా ముదిరి చివరికి లాంగ్‌లీవ్ దాకా వ్యవహారం వెళ్ళిందనేది ప్రచారం. వాస్తవాలేమిటో వాళ్ళ మనసులకే తెలియాలి.

**రింగ్‌బంగ్‌కి వర్కార్డర్ లేదా**

పై విషయాలు అలా ఉంటే జూలై 17 రాత్రి గంగలో కలిసిన పెదవాగు ప్రాజెక్ట్‌లో "రింగ్‌బండ్" నిర్మాణ వ్యవహారం తీవ్ర విమర్శలకు దారితీస్తున్నది. రూ.3.50కోట్ల మంజూరుకి కనీసం టెండర్ లేదు..,ఆమాట కొస్తే అసలు వర్కార్డర్ కూడా లేదని తెలుస్తున్నది. అత్యవసరం కాబట్టి ఇవేమీ అవసరం లేదని, నామినేషన్‌మీద ఇచ్చేందుకు ప్రత్యేక ప్రొవిజన్స్ ఉన్నాయని సంబంధిత ఇంజనీర్లు సర్దిచెబుతున్నారు. నిజమే కావచ్చు. కానీ అంత అత్యవసరంగా బురద బురదగా ఉన్న రిజర్వాయర్ లోపలి భాగంలో..,అదే మట్టినితీసి అర్ధచంద్రాకార కట్టని గండికి అడ్డంగా పోసేస్తే ఇది నడి వర్షాకాలం కాబట్టి, మళ్ళీ వరద వస్తే అదెలా ఆగుతుందనే కనీస స్పృహ కూడా ఈ ఘనాపాటి లకు లేకపోతే ఎలా అంటూ ఆయకట్టు రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. అందువల్ల అత్యవసర స్థితి కింద నామినేషన్ పద్ధతిపై ఇన్నికోట్ల పనిని ఇచ్చిమాత్రం ఏం ప్రయోజనం ఉన్నదని వారు నిలదీస్తున్నారు. అత్యయిక పరిస్థితుల్లో వచ్చిన గ్రాంటు వల్ల ప్రాజెక్ట్ పునరుద్ధరణ జరిగిందా అని ప్రశ్నిస్తున్నారు. మరి లేనప్పుడు..రింగ్‌బండ్‌కీ గండి పడినప్పుడు ఈ డబ్బంతా వృధానా కాదా అంటున్నారు. నామినేటెడ్ కాంట్రాక్టర్‌కి ఎట్టి పరిస్థితుల్లోనూ ఒక్క రూపాయి బిల్లుకూడా ఇవ్వరాదని వారంతా డిమండ్ చేస్తూ అలాంటిది జరిగితే ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు. ఈ అంశంమీద ప్రభావార్త ఎప్పటికప్పుడు స్పందించడం జరుగుతుంది

**సీతారామా కాలువలు అస్తవ్యస్తం**

సీతారామా లిఫ్ట్ కాలువలు అనేక చోట్ల వరదలకు గండ్లు పడుతున్న విషయాన్ని మనం చూస్తున్నాం. ఈ ఉదంతంమీద ఇంజనీర్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. గండి పడ్డ చోట భవిష్యత్తులో "రెగ్యులేటర్" నిర్మాణ ప్రతిపాదన ఉన్నదని, లేదా తామే గండి కొట్టేశామని ఇలా వ్యాఖ్యానిస్తున్నారు. కావాలని గండి ఎందుకు కొట్టారో దానిపై దృష్టిపెడితే అదో పెద్ద సబ్జెక్ట్. అలానే ఆర్లపెంట-బోగందానిచెర్వు మధ్య అటవీ ప్రాంతంలో ఇప్పటికే నిరి మ్మించిన-లేదా నిర్మిస్తున్న ట్రక్కర్ల పరిస్థితి ఘోరంగా ఉన్నది. అడుగడుగునా ప్రభాతవార్త దీనిపై కథనాలను సిద్ధం చేస్తున్నది. దీనిపై కొందరు ఇంజనీర్లు విచిత్రంగా స్పందిస్తున్నారు. పనులు ఇంకా పూర్తికాలేదని ప్రోగ్రెస్‌లో ఉన్నదని అందువల్ల ఇలాంటి డ్యామేజ్ మామూలేనని సర్దిచెబుతున్నారు. నిజమే కావచ్చు ధ్వంసమైన కాలువలను కాంట్రాక్టర్ తన సొంత డబ్బుతో తిరిగి నిర్మిస్తారా ? కాలువల బాటమ్‌లోని లైనింగ్‌లు వగైరా కాంక్రీట్ పోర్షన్‌లు నాసిరకంతో పగిలిపోతున్నాయి. అదంతా తీసేసి తిరిగి పునరుద్ధరిస్తారా ? లేక మళ్ళీ కొత్త ఎస్టిమేషన్లు పెడతారా ? నీటిపారుదల విభాగం గందరగోళ పరిస్థితుల్లో ఉన్నది.

# రైతాంగానికి అండగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి..)



వెలకట్టలేనిదని, ఓ వైపు కేంద్ర ప్రభుత్వం మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం రెండు కూడా సమన్వయంతో కలిసి రైతాంగాన్ని ఆదుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్రమోడీ జరిగిన నష్టాన్ని వివరించి తగిన సహాయం చేసే విధంగా కృషి చేస్తామన్నారు. రైతులు కాయకష్టం చేసి అప్పులు చేసి వేసిన పంటలు వరదలకు దెబ్బతిన్నాయని అటువంటి రైతులకు రాజకీయాలకు అతీతంగా ఆదుకుంటామన్నారు. గత ప్రభుత్వం రైతులను విస్మరించారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి చర్చించి రాష్ట్ర రైతాంగానికి తగిన న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర రక్షణ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, ఖమ్మం బిజెపి పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు, ఖమ్మం కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్, పలువురు ప్రజా ప్రతినిధులు బిజెపి శ్రేణులు, అధికారులు పాల్గొన్నారు.

## వరద బాధిత పాలసీదారులకు క్లైమ్ చెక్కులు అందజేత

**వరదల దాటికి నష్టపోయిన వాహనదారులు తక్షణమే క్లైమ్ చేసుకోండి**

**24గంటల్లో చెక్కులు అందజేసిన క్లైమ్ హబ్ ఇంచార్జ్ హేమలత**

ఖమ్మం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:



వరదల దాటికి ప్రాణనష్టం వాటిల్లింది. దీంతో పాటు కాయకష్టం చేసి వచ్చిన డబ్బుతో కొనుగోలు చేసిన వాహనాలు సైతం వరదల్లో కొట్టుకుపోవడం, ధ్వసం కావడం వంటి ఘటనలు జరిగిన నేపథ్యంలో ఆపన్నహస్తం అందించడానికి నేనున్నాను అన్న భరోసా ఇస్తూ ది న్యూ ఇండియా ఎస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్, ఖమ్మం మండల కార్యాలయం, నాన్ మోటార్ హబ్ వారు నష్టం జరిగిన 24గంటలలోనే పాలసీ హోల్డర్లకు క్లెయిమ్‌లు ఇచ్చిన అందరికి ఆనందాన్ని అందించింది. దిన్యూఇండియా ఎస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్, ఖమ్మం మండల వ్యవసాయ ఇంచార్జి హేమలత పాలసీదారులకు చెక్కులు అందజేశారు.ముఖ్యంగా హేమలత, రోషన్‌బాబు, రమేష్, నరేష్, శ్రమకోర్చి క్లెయిమ్ సెటిల్‌చేయడం, పాలసీదారులకు జరిగిన నష్టాన్ని పూడ్చడంలో సహాయపడ్డారు. ఆపద సమయాల్లో కంపెనీ ముందుకొచ్చి బాధిత పాలసీదారులను ఆదుకోవడం ఒక మంచి ఉదాహరణగా నిలిచింది. వరదల ప్రభావానికి నష్టపోయిన వాహనదారులు తక్షణమే ఎస్యూరెన్స్ కంపెనీని సంప్రదించి తగిన నష్ట నివారణ పారితోషికాన్ని పొందాలని కంపెనీ యంత్రాంగం విజ్ఞప్తి చేస్తుంది.

## అంబటి సైన్యం ఆధ్వర్యంలో వరద బాధితులకు అన్నదానం

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:



మున్నేరు వరద ఉధృతికి గురైన వరద బాధితులకు అంబటి బ్రదర్స్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని జలగం నగర్‌లో నిర్వహించడం జరిగింది. వరద ఉధృతికి గురై ఇండ్లలో సర్వం కోల్పోయి కనీసం వండుకోవడానికి అవకాశం లేకుండా బాధపడుతున్న వారిని చూసి అంబటి బ్రదర్స్ అండ్ సైన్యం అన్నదానం కార్యక్రమా న్ని నాటి నుండి ప్రతి రోజు తమకు చేతనైన మేరకు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ నాయకులు సప్పిడి ప్రభాకర్, సలవాదిరాజేష్, అబ్బూరి సుధీర్, సేగ్యం సురేష్, కర్లపూడి దినేష్, గోను వెంక టేశ్వర్లు, బొప్పని జయకర్, దగ్గుపాటి రాంబాబు,సోడాకాయల వీరబాబు, వేణు అండ్ ఫ్రెండ్స్ ఉండేటి కృష్ణ, కొర్ల నరసింహారావు, అబ్బూరు సత్యం, తుమాటి నమి త్, ఆదిత్య, గుడిబండ్ల బిట్టు, గుడిమల్ల చంద్రశేఖర్, కుమ్మరి బన్నీ, యువ జన నాయకులు అంబటి ఈశ్వర్ పాల్గొన్నారు.

# వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ



మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి

ఖమ్మం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:



మున్నేరు వరద బాధితులకు అండగా మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు నిత్యవసర సరుకులను పంపించారు. వాటిని పాలేరు మాజీ శాసన సభ్యులు కందాల ఉపేందర్‌రెడ్డి ఆకేరు, మున్నేరు వరద ఉధృతికి గురైన వరద బాధితులకు నిత్యావసర సరుకులను శుక్రవారం తీర్థాల, సాయినగర్ గ్రామాల్లో 500 మందికి పంపిణీ చేయడం జరిగింది. ముందుముందు గురైన అన్నిగ్రామాలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులకు లేకుండా వారానికి సరిపడా సరుకులను పంపిణీ చేస్తామన్నారు. వరద విపత్తులో చాలా ఇబ్బంది పడ్డారని వారందరికి అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లంవేణు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్వాల తండ్రి నారాయణ సంవత్సరీకం

**పాల్వంచ, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:**
డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు తండ్రి కొత్వాల నారాయణ సంవత్సరీక పూజలు శుక్రవారం నిర్వహించారు. పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో నారాయణ కుమారులు, కోడళ్లు, కుమార్తెలు, అల్లుళ్లు, మనుమలు ఆయనకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కొత్వాల సత్యనారాయణ, నరసింహారావు, శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు, సావిత్రి, కృష్ణవేణి, విమలాదేవి, నళిని, అల్లుళ్లు దోర్నాల పాపారావు, పరిటాల విష్ణుమూర్తి, దోర్నాల రమాదేవి, సీతామహాలక్ష్మి, కొత్వాల ఆనంద్, సతీష్, స్వరూపరాణి, రమ్యలు పాల్గొన్నారు. చీ

## గ్రీన్ ఎర్త్ సొసైటీ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

**పాల్వంచ, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:**
పాల్వంచ పట్టణ పరిధిలోని కేఎస్ఎం రోడ్‌లో అక్షయ మోటార్స్ ఏడీఎంఎస్ షోరూం ఎదుట గ్రీన్ ఎర్త్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు రమేష్ రాథోడ్ ఆధ్వర్యంలో జల కాలుష్యం నివారణ కోసం వారి



కుమారుడు లెనిన్ రాథోడ్ చేతుల మీదుగా వినాయక మట్టి ప్రతిమలను అందించారు. గత 12 సంవత్సరాలుగా ఆయన వీటిని అందిస్తు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ ప్రవీణ్, భరత్‌కుమార్, తేజావత్ వెంకట్, చాపరాల పల్లి హెచ్ఎంలు చందు, మోహన్‌తేజావత్, మూడ్ చిరంజీవి, లకావత్ రాజేందర్, పరశురాం, అనీల్, కార్తీక్, రూప్సింగ్‌లు పాల్గొన్నారు.

## మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:**
వినాయక చవితి సందర్భంగా ధనలక్ష్మీ జువెలరీ అధినేత లంకె రాము ఆధ్వర్యంలో శుక్రవారం మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. వర్తక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్, రంగయ్య నాయుడు పాల్గొని వీటిని అందించారు.

## ఆయకట్టు రైతులను ఆదుకోవాలి: కొత్వాల

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:**
పాత పాల్వంచ చింతలచెరువు అలుగు నక్కల వాగు ఆయకట్టు కింద సుమారు వంద ఎకరాలు పంట పొలాలు ఉన్నాయని, ఇటీవల కురిసిన భారీ వర్షాలు పంటలు కొట్టుకుపోయాయని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం బీసీఎం రోడ్‌లోని నక్కల వాగు వంతెనను, సుగుణ గార్డెన్ రోడ్‌లోని చప్టాను పరిశీలించారు. ఇరిగేషన్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట రైతు నాయకులు కాల్వ ప్రకాషరావు, వనమా సత్యనారాయణ, వై.వెంకటేశ్వర్లు, చవ్వాకుల ప్రసాద్, ముప్పా శ్రీను, ప్రసాద్, దామరచర్ల వెంకటేశ్వర్లు, గవ్వల వెంకన్న, పిడుగు వెంకటేశ్వర్లు, చారి వలస దాసు, రాములు, లోగాని రామకృష్ణ, వనమా హరినాథ్, లింగయ్య, మదారు, ఆకుల నరసింమారావు, యాటా వినోద్, వెంకట్రావ్, వెంగలరావు, చిన్నపందు పాల్గొన్నారు.



## ముత్యాలమ్మ తల్లి ఆలయంలో అన్నదానం

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:**
పాల్వంచ పట్టణ పరిధిలోని గాంధీనగర్ ఐదో వార్డులో ఉన్న



శ్రీముత్యాలమ్మ తల్లి ఆలయంలో అమ్మవారి ఉత్సవాలు ముగిసిన సందర్భంగా దాట్ల బాల్య చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. పూజారి భాస్కర్‌దాస్, ధర్మకర్త గంగపురి నాగేశ్వరరావు, కేసు వెంకటేశ్వర్లు, దారా నరసింహారావు, బి.భానుకుమార్, నాని, అలవాల సందీప్, శిరీష పాల్గొన్నారు.

## వరద బాధితులకు బియ్యం, దుప్పట్లు అందజేసిన కోనేరు

**పాల్వంచ, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:**
గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల



నేపద్యంలో పాల్వంచ మండలం ఉల్వనూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణ శుక్రవారం పరనయటించారు. ఈ సందర్భంగా పంటలు నష్టపోయిన రైతులను పరామర్శించారు. వరద బాధితులకు బియ్యం, దుప్పటులన అందజేశారు. బరపటి వాసుదేవరావు, రావి రాంబాబు, మిడిద సాయి చరణ్ గౌడ్, వాసం మంగయ్యలు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా జర్నలిస్టు డే

**పాల్వంచ, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:**
జర్నలిస్టుల డే సందర్భంగా పాల్వంచ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో నూతన



ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా జర్నలిస్టుల దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు వేముల కొండలరావు, సీనియర్ జర్నలిస్టు చంద్ర నరసింహారావు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఎడ్లపల్లి శ్రీనివాసరావు, జగదీష్, మహేష్, అరపాల వెంగలరావు, వనమా శ్రీనివాసరావు, దారా శ్రీనివాసరావు, అల్లాడి రమేష్, పిట్టల సంపత్, మద్దినేని నవీన్, శనగా రాంచందర్‌రావులు పాల్గొన్నారు.

## మంటపాల వద్ద విద్యుత్ జాగ్రత్తలు తీసుకోవాలి

**పినపాక, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:**
వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసే మంటపాల వద్ద నిరంతరాయంగా విద్యుత్ సరఫరా, భద్రత పరంగా విద్యుత్ శాఖ చేపట్టిన పనులను విద్యుత్‌శాఖ ఏఈ కావ్య పరిశీలించారు. మంటపాల వదనద సామాన్య ప్రరజలు, భక్తులు, మంటపం కమిటీ నిర్వాహకులు విద్యుత్ భద్రత చర్యలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. మంటపాలకు విద్యుత్ సరఫరా కనెక్షన్ కోసం సామాన్యులు స్తంభాలు ఎక్కరాదని, సంస్థ సిబ్బందితో విద్యుత్ కనెక్షన్ పొందాలని, ఐఎస్ఐ మార్కు కలిగిన విద్యుత్ వైర్లను మాత్రమే వాడాలని చెప్పారు. తగినంత కెపాసిటీ కలిగిన ఎంసీబీ తప్పనిసరిగా వాడాలని, ఇది విద్యుత్ ప్రమాదాల నుంచి రక్షణ ఇస్తుందని, మంటపాల్లో విద్యుత్ సంబ ంధిత పనులు చేసేటప్పుడు పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, విద్యుత్ వైర్లు, పోల్స్, ఇతర ప్రమాదకర విద్యు త్ పరికరాల నుంచి పిల్లల్ని దూరంగా ఉంచాలని అన్నారు.



## నేరాలు-దారుణాలు

## పురుగు మందుల వ్యాపారి ఐపీ దాఖలు

**ఖమ్మం లీగల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**
నగరంలో బ్యాంకు కాలనీకి చెందిన నూతలపాటి రవి రూ.3,43,02,492లకు దివాళా పిటిషన్ దాఖలు చేశాడు. ఫిర్యాది దారుడు పురుగుల మందులు, విత్తనాల వ్యాపారం చేసేవాడు. ఈ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి అధిక వడ్డీలకు అప్పులు చేశాడు. ఫైనాన్స్ సంస్థలు, ప్రైవేట్ వ్యక్తులు, మనీలోన్ యాప్‌లు, క్రెడిట్‌కార్డులు వాడి అధిక మొత్తంలో అప్పులు చేశాడు. వ్యాపారంలో తీవ్రంగా నష్టం రావడంతో రుణదాతల నుంచి ఒత్తిడి తీవ్రం అయింది. దీంతో 32 మంది రుణదాతలను ప్రతివాదులుగా చేరుస్తూ తన న్యాయవాది ద్వారా సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో దివాళా పిటిషన్ దాఖలు చేశారు. తనను దివాళాదారుగా ప్రకటించమని పిటిషన్‌లో కోర్టును అభ్యర్థించారు.

## బండిపై నుంచి పడి వృద్ధురాలు మృతి

**చంద్రుగొండ, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:**



మండలంలోని దామచర్ల గ్రామానికి చెందిన బత్తుల ఆదెమ్మ (75) శుక్రవారం ద్విచక్రవాహనంపై నుంచి కిందపడి మృతి చెందినట్లు ఎస్సై గంజి స్వప్న తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం... దామచర్ల గ్రామానికి చెందిన ఆదెమ్మని ఆమె కుమారుడు కృష్ణయ్య బైక్‌పై చంద్రుగొండ పీహెచ్‌సీకి తిరిగి ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో కుక్క అడ్డు పడింది. దీంతో సడన్ బ్రేక్ వేయడం వల్ల ఆదెమ్మ బండిపై నుంచి కిందపడి అక్కడికక్కడే మృతి చెందారు. మృతురాలి సోదరుడు ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## గోదావరిలో దూకి కానిస్టేబుల్ ఆత్మహత్య

**కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:**
కుటుంబ ఆర్థిక ఇబ్బందులు, ఇటీవల కాలంలో తాను ఎదుర్కొన్న అనారోగ్య పరిస్థితులు, ఇతరత్రా కారణాలతో భద్రాచలం వద్ద గోదావరి బ్రిడ్జి పై నుంచి పోలీస్ క్లూస్‌టీం కానిస్టేబుల్ రమణారెడ్డి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం జరిగింది. తాను చనిపోయే ముందు తన మొబైల్‌లో వీడియో చిత్రీకరించి తాను ఎదుర్కొంటున్న సమస్యలు, కుటుంబ ఆర్థిక పరిస్థితులు ఇతర కారణాలతోనే తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పి తన ఫోన్, చెప్పులు బ్రిడ్జిపైనే వదిలేసి గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. 2000 బ్యాచ్‌కు చెందిన ఆయన ఎస్పీ కార్యాలయంలో క్లూస్‌టీంలో విధులు నిర్వహిస్తున్నారు. తల్లాడ కుర్నవల్లి గ్రామానికి చెందిన రమణారెడ్డి పాల్వంచలోని పోలీస్ క్వార్టర్స్‌లో ఉంటున్నారు. మృతుడి కుమారుడు హైదరాబాద్‌లో బీటెక్ చదువుతున్నారు.

## ఘనంగా జర్నలిస్టుల దినోత్సవం

**కొత్తగూడెం, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:**
జిల్లాలో శుక్రవారం జర్నలిస్టుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో సీనియర్ జర్నలిస్టులు కేక్ కట్ చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారదిలా జర్నలిస్టులు పనిచేస్తున్నారని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. విధి నిర్వహణలో కుటుంబాన్ని సైతం వదిలి వార్తల సేకరణలో నిమగ్నమైన జర్నలిస్టును ప్రభుత్వం అన్ని విధాలుగా చేయూతనివ్వాలని కోరారు.






## సమాజ అభివృద్ధికి జర్నలిస్టుల కృషి ఎనలేనిది

**-ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్**

*భద్రాచలం,క్రైం, ప్రభాతవార్త :*



ప్రెస్‌క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో జర్నలిస్టు డే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ పాల్గొని మాట్లాడుతూ ... సమాజ అభివృద్ధికి జర్నలిస్టులు చేసే కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా పనిచేస్తున్నారని కొనియాడారు. అధ్యక్ష, కార్యదర్శులుగా బీ.వీ.రమణారెడ్డి, ఆనంద్‌కుమార్‌లు మాట్లాడుతూ .. ప్రెస్‌క్లబ్ ఆఫ్ భద్రాచలం ఆధ్వర్యంలో విలేకరుల సంక్షేమంతో పాటు, వారి యొక్క హక్కుల సాధనకు పాటుపడటం జరుగుతుందని తెలిపారు. అనంతరం జర్నలిస్టులు అందరిని సన్మానించి, మిఠాయిలు పంచిపెట్టారు.

## శ్యామల వెంకటరెడ్డికి సీపీయం ఘననివాళి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని బండారు చందర్‌రావు భవన్ (సీపీయం కార్యాలయం)లో కామ్రేడ్ శ్యామల వెంకటరెడ్డికు సీపీయం పార్టీ ఆధ్వర్యంలో ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు సామాజిక వర్గ పోరాటాలు విస్తృతంగా నిర్వహించడం ద్వారా కామ్రేడ్ శ్యామల వెంకటరెడ్డి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని అన్నారు. పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.బి.నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు శరత్‌బాబు, పట్టణ కమిటీ సభ్యులు ఎం.వీ.ప్రసాదరావు, డీ.సీతాలక్ష్మి, కోరాడ శ్రీనివాస్, కుంజా శ్రీనివాస్, నకిరికంటి నాగరాజు, ఏ.రత్నం, నాయకులు యం.వీ.ఎస్.నారాయణ, డీ.రామకృష్ణ, గౌతమి, మచ్చా రమ. భాస్కర్‌రెడ్డి, బీ.జే.ఎల్.పీ.దాసు తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ముగూడెంలో పోషణ మాసోత్సవాలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషన్ మాసోత్సవం జరిగింది. మండల పరిధిలోని సుబ్బారావుపేట పెద్దనల్లబెల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్‌లు మాట్లాడుతూ ... ప్రతి ఒక్కరూ పోష్టికాహారం తీసుకోవాలని, చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు తినాలని, అంగన్‌వాడీ కేంద్రంలో ఇచ్చే అదనపు ఆహారాన్ని తీసుకోవాలని తల్లులకు, గర్భిణీ స్త్రీలకు తెలిపారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు టీ.రాజేశ్వరి, సుశీల, పలువురు అంగన్‌వాడీ టీచర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి విద్యాలయంలో వినాయక చవితి వేడుకలు

*భద్రాచలం టౌన్,ప్రభాతవార్త:*



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని క్రాంతి విద్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. క్రాంతి విద్యాసంస్థల కరస్పాండెంట్ సమత శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి క్రాంతి విద్యాసంస్థల డైరెక్టర్ సోమరౌత్ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. మట్టి గణపతి విశిష్టతను మరచి విషతుల్యమైన రసాయనాలతో తయారుచేసి పర్యావరణ వినాశనానికి కారణం అవుతున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. పండుగ అంటే సాంప్రదాయ వేడుకే కానీ వినోదాలు చేసుకునే కార్యక్రమం కాదని విద్యార్థులకు హితవు పలికారు. నానాటికి పెరిగిపోతున్న కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని మనమందరం మట్టి వినాయక ప్రతిమలను పూజించాలని, మట్టి వినాయకుడే స్వచ్ఛ వినాయకుడని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఐ.హేమశిల్ప, ప్రైమరీ ఇంచార్జ్ పి.భవాని, కుమారి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ జె.సాంబలక్ష్మి, అధ్యాపక అధ్యాపకేతర బృందంతోపాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ యూనియన్ సభ్యుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

*భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :*




భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ప్రైవేటు ఎలక్ట్రీషియన్స్ ఫెడరేషన్ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యుడైన పూసం అర్జున్ అకాల మరణం చెందగా యూనియన్ సభ్యుల సహకారంతో రూ.10,850లను స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు చేతులమీదుగా మృతుని భార్య వసుంధరకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు చుక్క సుధాకర్, నాయకులు చీపుర్ల శ్రీనివాస్, ఎస్కే రహీం, పుల్లారావు, ఎం.నాగేంద్ర, బీ.జగన్, మృతుని కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## కారుణ్య ఆశ్రమానికి వితరణ

*భద్రాచలంటౌన్ ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని జగదీష్‌కాలనీలో గల కారుణ్య అనాథ పిల్లల ఆశ్రమానికి మోహన్‌రావు ఆసుపత్రిలో వైద్యుడిగా విధులు నిర్వహిస్తున్న డా.గాంధీ కుమార్తె చరణ్య జన్మదినం సందర్భంగా మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.5వేల నిత్యావసర వస్తువులను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొప్పుల మురళి, చౌళ్ల ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు, బూరం నవీన్ పాల్గొన్నారు.

## గోదావరిలో దూకిన గుర్తు తెలియని వ్యక్తి

*భద్రాచలం,క్రైం, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని గోదావరిలోకి గుర్తు తెలియని వ్యక్తి దూకి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఈ మేరకు పట్టణ ఎస్సై విజయలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం ... గోదావరి వంతెనపై దూకి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికులు గమనించి పట్టణ పోలీసులకు సమాచారం అందించారని, వెంటనే సంఘటన స్థలానికి పట్టణ సీఐ సంజీవరావు, పోలీసు బృందం చేరుకొని గజ ఈతగాళ్ళకు సమాచారం అందించి మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టామని అన్నారు. మృతదేహం లభ్యం అయిన తరువాత వ్యక్తి ఎవరన్నది నిర్ధారణ అవుతుందని ఎస్సై స్పష్టం చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

## సుభాష్‌నగర్‌లో కరెంటు పోల్స్ ఏర్పాటు చేయండి

**-విద్యుత్ శాఖ ఏఈకు సీపీఐ వినతి**

*భద్రాచలం,క్రైం, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో 100 కుటుంబాలకు గాను సుమారు 8 కరెంటు ఫోల్స్ అవసరం ఉండగా విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్‌కు సీపీఐ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ ఫోల్స్‌ను ఏర్పాటు చేయాలని శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఈ బదులిస్తూ ... 8 ఫోల్స్‌కు సంబంధించిన ప్రతిపాదనలు స్థానిక గ్రామపంచాయతీ అధికారికి అందించడం జరిగిందని, కాలనీకు సంబంధించిన చలానాలను సమర్పిస్తే కరెంటు ఫోల్స్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు సీపీఐ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వర్లు, పట్టణ సభ్యులు సాధనపల్లి సతీష్, కుంభం శ్రీనివాస్ కవితపు మహేష్, నారపొంగు యేసు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో ఫోక్సో చట్టంపై అవగాహన

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



జిల్లా మహిళా సాధికారిక కేంద్రం ఆధ్వంంలో దుమ్ముగూడెం మండలంలోని కొత్తపల్లి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఫోక్సో చట్టంపై శుక్రవారం ఒక అవగాహన కార్యక్రమం జరిగింది. ఆశ్రమ పాఠశాల హెచ్.ఎం. మిషన్ కో.ఆర్డినేటర్ పూనెం నర్సింహారావు సంతోషి రూపాలు విద్యార్థులతో మాట్లాడుతూ ... టోల్ ఫ్రీ నెంబర్ 1098తో మనకు ఉన్న ఇబ్బందులు నేరుగా ఫోన్ చేసి సమస్యలను వివరించుకోవచ్చునని, బాల్య వివాహాలకు పాల్పడకూడదు, ప్రోత్సహించకూడదు, అలా చేస్తే చట్టరీత్యానేరం అవుతుందని, అలా చేస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపవచ్చునని తెలిపారు. చిన్నపిల్లలు పనికి దూరంగా ఉండాలని, మత్తు పానియాలకు దూరంగా ఉండాలని, క్రైం నేరాలకు పాల్పడిన వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్, ఐసీపీఎస్, ఐసీడీఎస్, స్టాఫ్, సోషల్ వర్కర్, సూపర్‌వైజర్ లలిత, లత, ధనలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీలు పరిధి దాటి చికిత్స చేస్తే చర్యలు తప్పవు

**-డా.పుల్లారెడ్డి హెచ్చరిక**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



డీఎం అండ్ హెచ్ డా.భాస్కర్‌నాయక్ ఆదేశాల మేరకు దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి శుక్రవారం మండలంలోని ఆర్ఎంపీ వైద్యులతో పీహెచ్‌సీలో ఒక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డా.పుల్లారెడ్డి మాట్లాడుతూ .. ఆర్ఎంపీలు ఇంజక్షన్‌లు, ఐబీ ఫ్లుయిడ్స్, యాండీ బయోటిక్ ఇంజెక్షన్‌లు, స్టెరాయిడ్ ఇంజెక్షన్‌లు ప్రజలకు ఇవ్వకూడదని, తమ పరిధి మేరకు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, అంతకు మించి ఎటువంటి వైద్యం చేయవద్దని, ఒకవేళ తమ పరిధి దాటి వైద్యం అందిస్తే పోలీసు కేసులు నమోదు చేయిస్తామని ఆయన హెచ్చరించారు. జ్వర పీడితులను ప్రైవేటు పరీక్ష కేంద్రాలకు రిఫర్ చేయవద్దని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, భద్రాచలం ఏరియా ఆసుపత్రికి గాని రిఫర్ చేయాలని ఆయన ఆర్ఎంపీలకు సూచించారు.

## వ్యవసాయం లాభసాటిగా చేసుకోవాలిః కలెక్టర్

*కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్6 - ప్రభాతవార్త:*

వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో మహిళాశక్తిలో పాడిగేదెలు, చేపల



పెంపకంపై అధికారులతో సమీక్షను నిర్వహించారు. కార్యక్రమంలో హైదరాబాద్ నుంచి వచ్చిన ఆక్వా మేనేజింగ్ డైరెక్టర్ ఉదయ్ కొరమీను చేపల పెంపకం పట్ల అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు మహిళా రైతులు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, మిల్క్ యూనిట్లు, పెరటికోళ్లు, చేపలు పుట్టకొక్కుల పెంపకాలతో ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. తక్కువ భూమి, తక్కువ పెట్టుబడులతో మునగ, అజోల్ల, వెదురు, ఆక్వాసిస్టం, తేనె, బాతుల పెంపకంతో అధిక ఆదాయాన్ని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో విద్యాచందన, లీడ్ బ్యాంకు మేనేజర్ రామరెడ్డి, నాబార్డు, వ్యవసాయ, ఉద్యానవనశాఖల అధికారులు, సెర్ప్ డీపీఎంలు, మండల సమైఖ్య అధ్యక్షులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

## మట్టి ప్రతిమలకు ప్రాధాన్యతను ఇవ్వాలిః కలెక్టర్

*కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్6 - ప్రభాతవార్త:*

వినాయక చవితి పూజల్లో మట్టి ప్రతిమలకు ప్రాధాన్యతను ఇవ్వాలని,




పర్యావరణహితంగా పండుగను జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. కాలుష్య నియంత్రణమండలి ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి గణపతి విగ్రహాల పంపిణి కార్యక్రమాన్ని శుక్రవారం పోస్టాఫీస్ సెంటర్‌లోని సింగరేణి పాఠశాల వద్ద ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ మట్టితో రూపొందించిన వినాయక ప్రతిమలను భక్తులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజినీరు బి.రవీందర్, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

## ఆస్పత్రులను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

*పాల్వంచ, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:*

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్‌నాయక్ ఆదేశానుసారం పాల్వంచ పట్టణ పరిధిలో ఉన్న పలు ప్రైవేట్ ఆస్పత్రులను డయాగ్నస్టిక్ సెంటర్లను ఆయన తనిఖీ చేశారు. డీఈఎంవో మహ్మద్ ఫయాజ్ మొహినుద్దీన్‌తో కలిసి ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. అనుమతులు లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.





## అంతర్జాతీయ క్రీడల్లో సత్తాను చాటిన యువకుడికి కలెక్టర్ ప్రశంస

*కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్6 - ప్రభాతవార్త:*

అంతర్జాతీయ పవర్‌లిఫ్టింగ్ పోటీలో సత్తాను చాటిన యువకుడిని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అభినందించారు. యూరోపియన్ దేశం రిపబ్లిక్ ఆఫ్ మాల్టాలో గత ఆగస్టు 29న నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జిల్లా



క్రీడాకారుడు మోడెం వంశీ 66కేజీల విభాగంలో ప్రతిభను ప్రదర్శించి బంగారుపతకాన్ని కైవసం చేసుకున్నాడు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వంశీని కలెక్టర్ అభినందించి సత్కరించారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలతో దేశానికి పేరుప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. క్రీడాకారుడికి శిక్షణను ఇచ్చిన జిల్లా పవర్‌లిఫ్టింగ్ జనరల్ సెక్రటరి, సిటీ స్టైల్ జిమ్ శిక్షకుడు గొంగడి వెంకట్రామిరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి పరంధామరెడ్డి, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి వి.నరేశ్, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు శివరాం కృష్ణప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.మల్లేశ్, క్రీడాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణి

**- ఉచితంగా వెయ్యి మట్టి ప్రతిమలు పంపిణి చేసిన ఉన్నతాధికారులు**

*కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్6 - ప్రభాతవార్త:*

పర్యావరణ పరిరక్షణకు మట్టి ప్రతిమలు, సహజ ఉత్పత్తులకు ప్రాధ్యానతను ఇవ్వాలని కేంద్ర పర్యావరణ, అటవీశాఖ డైరెక్టర్ కత్తుల తరుణ్‌కుమార్ అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట శుక్రవారం ఉచితంగా మట్టి వినాయక ప్రతిమల పంపిణిని నిర్వహించారు. కార్పొరేట్ పర్యావరణ విభాగం జనరల్ మేనేజర్ మనోహార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కేంద్ర పర్యావరణ, అటవీశాఖ డైరెక్టర్ కత్తుల తరుణ్‌కుమార్, సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి.సత్యనారాయణరావు, డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ పా)ఎన్‌వీకే. శ్రీనివాస్ పాల్గొని ప్రతిమలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా కేంద్ర పర్యావరణ, అటవీశాఖ డైరెక్టర్ మాట్లాడుతు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో పర్యావరణ హాని కలుగుతుందని, పర్యావరణహితాన్ని కలిగించే మట్టి ప్రతిమలను పూజించాలన్నారు. డైరెక్టర్ ఈ అండ్ఎం మాట్లాడుతు పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యతగా పాటించాలన్నారు. డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ పా) మాట్లాడుతు సంస్థలో పర్యావరణ పరిరక్షణకు ఉపరితలగనులు, ఓవర్‌బర్డన్ డంపులు, కాలనీల్లో విస్తృతంగా మొక్కలను నాటుతున్నామన్నారు. ఒకే రోజులో లక్ష మొక్కలను నాటి, సంరక్షిస్తున్నామన్నారు. జలకాలుష్య నివారణకు మట్టి వినాయక ప్రతిమలను పూజించాలన్నారు. జీఎం పర్యావరణ మాట్లాడుతు సంస్థలో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. పర్యావరణం పట్ల అవగాహనకు అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని దీనిలో భాగంగా మట్టి వినాయక ప్రతిమలను ప్రతి సంవత్సరం ఉచితంగా పంపిణి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం (పర్సనల్) ఐఆర్అండ్‌పీఎం, ఈఈ అండ్ సీఎస్ఆర్ కవితానాయుడు, జీఎం(సెక్యూరిటీ) శ్రీనివాసరావు, పర్యావరణ విభాగ అధికారులు, ఉద్యోగులు, సింగరేణి






## కాలనీల్లో మట్టి వినాయక ప్రతిమల పంపిణి

*కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్6 - ప్రభాతవార్త:*

సింగరేణి కాలనీల్లోని కుటుంబాలకు మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణి చేశారు. శుక్రవారం సింగరేణి కార్పొరేట్ ఏరియా,



సింగరేణి సంస్థ వైఫ్స్ అసోసియేషన్( సేవా) ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఎండీ క్వార్టర్స్, మెయిన్ హాస్పిటల్ ఏరియాలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణి చేశారు. జీఎం పర్సనల్ అండ్ ఆర్‌సీ సామ్యూల్ సుధాకర్ సూచనలతో పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ 300 మట్టి ప్రతిమలను స్థానికులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనికేషన్ అధికారి శ్రీనివాసరావు, సేవా సమన్వయకర్త ఇజాజ్ షరీఫ్, కార్యదర్శి మునీల, సేవా సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## కూనంనేని సమక్షంలో 60 కుటుంబాలో సీపీఐలో చేరిక

**- ప్రజా సమస్యల పరిష్కారం పార్టీ విస్తరణకు కార్యకర్తలు కృషి చేయాలి**

*కొత్తగూడెం/సుజాతనగర్, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:*

ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ విస్తరణకు కార్యకర్తలు కృషి చేయాలని, నియోజకవవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సుజాతనగర్ మండలం గరీబ్‌పేట పంచాయతీ పరిధిలో వివిధ గ్రామాల నుంచి 60 కుటుంబాలు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సమక్షంలో పార్టీలో చేరారు. గరీబ్‌పేట గ్రామంలో శుక్రవారం జరిగిన పంచాయతీస్థాయి సమావేశం సందర్భంగా వీరికి నాయకులు కండువాలు కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా వారికి అండగా నిలబడతానని, ప్రజల మౌలిక అవసరాలైన తాగునీరు, అంతర్గత రోడ్లు, డ్రైనేజీలు, విద్య, వైద్యం, విద్యుత్ లాంటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించి ఈ సమస్యలను అధిగమించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఇప్పటికే వివిధ పథకాల్లో మంజూరి చేయించిన నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీల పనులు పూర్తయ్యాయని, పెండింగ్‌లో ఉన్న త్వరితగతిన పూర్తి చేస్తామని, ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు గ్రామస్థాయి నాయకత్వం కృషి చేయాలని కోరారు. నున్న లక్ష్మయ్య, యెనక బిక్షమయ్య, బత్తుల కొండయ్య, నగేష్, పద్దం సత్యం, మర్రి లింగయ్య, ఉప్పలయ్య, మల్లికార్జున్ నేతృత్వంలో 70 కుటుంబాలు చేరారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, సలిగంటి శ్రీనివాస్, బూక్యా దస్రు, కంచర్ల జమలయ్య, జక్కుల రాములు, కొమారి హన్మంతరావు, భూక్యా శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్, బి.రాంబాబు, గణేష్, చారి, రాములు, జోసెఫ్ పాల్గొన్నారు.



## మట్టి వినాయక ప్రతిమలనే పూజిద్దాం

**- కోనేరు సత్యనారాయణ**

*కొత్తగూడెం, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:*
పర్యావరణ పరిరక్షణలో భాగంగా అందరంమట్టి వినాయక విగ్రహాలనే



పూజిద్దామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని) అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ వినాయక చవితి సందర్భంగా పర్యావరణ సహిత వినాయక ప్రతిమలను పూజించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రావి రాంబాబు, 22వ వార్డు కౌన్సిలర్ మసూద్, బండారు రుక్మాంగదర్, మాదా శ్రీరాములు, బండి నరసింహా పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:*
పర్యావరణ కాలుష్య నివారణలో బాగంగా శుక్ర, శని వారాల్లో మట్టి గణపతి ప్రతిమలు పంపించేందుకు కొత్తగూడెం మున్సిపల్ అధికారులు



ఏర్పాట్లు చేశారు. మున్సిపల్ కార్యాలయంలో, పోస్టాఫీస్ సెంటర్, రైల్వే స్టేషన్, రైతుబజార్, గణేష్ బస్తీ, ముజీబ్ పాన్‌షాప్ సెంటర్, రామవరం చిన్న హాస్పిటల్స్ సెంటర్లలో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఆరోవ వార్డు రామవరంలో పాత పోస్టాఫీస్ సెంటర్‌లో చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, కమిషనర్ శేషాంజన్ స్వామి, మెయిన్ హాస్పిటల్ ఏరియాలో వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, కమిషనర్‌లు పంపిణీ చేశారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికై నిస్వార్థంగా పోరాటం చేసేది బీఎంఎస్ మాత్రమే

*కొత్తగూడెం, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:*
కార్మికుల సమస్యల పరిష్కారానికే బీఎంఎస్ నిస్వార్థంగా పోరాటం చేస్తుందని ఏబీకేఎంఎస్ బీఎంఎస్ కార్యదర్శి మాధవ్‌నాయక్ అన్నారు. శుక్రవారం సెంట్రల్ వర్క్‌షాప్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సింగరేణి ఎన్నికలు జరిగి 9 నెలలు గడుస్తున్నా గుర్తింపు పత్రం సాధించని యూనియన్లు హక్కులు ఎలా సాధించగలవని, కోల్ ఇండియాలోని అన్ని అనుబంధ కంపెనీల్లో మాదిరిగా సింగరేణిలో కూడా యూనియన్ సభ్యత్వ ధృవీకరణ నమోదు పద్దతి, చెక్ ఆఫన సిస్టం, ఐఆర్ వ్యవస్థ ఉండాలని అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కూడా పీఎల్ఆర్ బోనస్ ఇవ్వాలని, సీఎంపీఎఫ్ పెట్టుబడిలో జరిగిన అవినీతి, మోసంపై సీబీఐ దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. జీవీ కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాంసింగ్, ఊట్ల గణేష్, సంగం చందర్, ఎం.శ్రీనివాస్, వీరయ్య, వీరకుమార్, అల్లి ప్రకాశరావు, రాజమౌళి పాల్గొన్నారు.



## మట్టి విగ్రహాలనే పూజిద్దాం: కొల్లు పద్మ

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:*
అందరికీ వియాలనిచ్చే విఘ్నేశ్వరుడు పుట్టినరోజు వినాయక చవితి



పర్వదినం సందర్భంగా అందరం పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలనే పూజిద్దామని మాజీ ఎంపీటీసీ కొల్లు పద్మ అన్నారు. శుక్రవవారం కొల్లు పద్మ కొండలరావు దంపతులు మట్టి వినాయక ప్రతిమలను కొనుగోలు చేసి అందరూ మట్టి విగ్రహాలనే పూజిద్దామని, మనవంతు బాధ్యతగా పర్యావరణాన్ని పరిరక్షిచుకుందామని అన్నారు.

## ఉత్తమ ఎంఈవోగా కృష్ణయ్య

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:*
ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఎంఈవోగా



పెండెకట్ల కృష్ణయ్య, ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలిగా లింగాల పద్మావతిలు పాధ్యాయ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఏఈడబ్ల్యూసీఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణయ్య, పద్మావతి లక్ష్మణ్‌లను ఏఈడబ్ల్యూసీఏ, ఆధార్ సొసైటీ, ఆదివాసీ మహిళా శక్తి, ఆదివాసీ విద్యార్థి ఫెడరేషన్, కొమరం భీం యువశక్తి సంఘాల ప్రతినిధులు వారిని అభినందించారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా చందావత్ రాణిని అభినందించిన కలెక్టర్


*కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:*
ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్, డీఈవో వెంకటేశ్వర చారీల చేతుల మీదుగా లక్ష్మీదేవిపల్లి



మండలం ఎంపీపీఎస్ కొత్తూరు పాఠవాల ఉపాధ్యాయురాలు చందావత్ రాణి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డును అందుకున్నారు. ఆమె చేసిన విశేషమైన కృషిని కొనియాడుతూ కలెక్టర్ మెమోంటోతో పాటు శాలువతో ఘనంగా సత్కరించారు. తన 22 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో యూపీఎస్ ఆసుబాక, ఎంపీపీఎస్ చంద్రుగొండ, ఎంపీపీఎస్ హమాలీ కాలనీ, ఎంపీపీఎస్ ఉయానయల బాడవా పాఠశాలల్లో ఎంతో అంకితభావంతో పనిచేస్తూ తన సర్వీసులో ఆవాస ప్రాంతంలో ఒక డ్రాప్ అవుట్ కూడా ఉంచకుండా వంద వాతం పిల్లలు పాఠశాలల్లో నమోదు అయ్యేలా కృషి చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాణిని పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు శుకక్రవారం పత్ర్యేకంగా అభినందించారు.

## అప్రంటీస్ ట్రైనింగ్ కోసం అభ్యర్థులకు అప్రంటీస్ మేళా

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:*
జిల్లాలో ఈ నెల 9వ తేదీన ఉదయం 10 గంటలకు ప్రభుత్వ ఐటీఐ కొత్తగూడెంలో ఐటీఐ పాస్ అయిన అన్ని ట్రేడ్‌ల జిల్లా పరిధిలో వివిధ పరిశ్రమల్లో అభ్యర్థులకు అప్రంటీస్ ట్రైనింగ్ చేసేందుకు ప్రధానమంత్రి జాతీయ అప్రంటిషిప్ మేళా నిర్వహించనున్నట్లు ఐటీఐ ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు. ఐటీఐ పాస్ అయిన వారు తమ పేర్లను నమోదు చేసుకొని ఆ నకలు కాపీని, ఒక బయోబేటా ఫాంను, సంబంధిత విద్యార్హత ధృవీకరణ పత్రాలు కూడా జత చేసి అప్రంటీషిప్ మేళాకు హాజరుకావాలని కోరారు.




## కారుకొండ బౌద్ధ ధ్యాన మందిరాలను అభివృద్ధిలోకి తెస్తాం

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 6 - ప్రభాతవార్త:*
కారుకొండ గుట్టలపై ఉన్న ప్రాచీన కాలం నాటి బౌద్ధ ధ్యాన మందిరాలను అత్యంత సుందరంగా తీర్చిదిద్ద, పర్యాటక కేంద్రంగా మార్చేందుకు చర్యలు చేపడతామని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.



శుక్రవారం మండలంలోని కారుకొండ గుట్టలపై ఉన్న బౌద్ధ ధ్యాన మందిరాలను ఆయన సందిర్శంచారు. ధ్యాన మందిరాల విశిష్టత, చరిత్రను స్థానికలను అడిగి తెలుసుకున్నారు. అనేక దశాబ్దాల క్రితం బౌద్ధ మతస్తులు



ఏర్పాటు చేసుకున్న బౌద్ధ ద్యాన మందిరాలు గుహలు ఎంతో ఆకర్షణగా ఉన్నాయని, వీటిని పరిరక్షించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని అన్నారు. కారుకొండ గుట్ట పరిసర చుట్టూ రక్షణ కల్పించి సోలార్ పెన్సింగ్ ఏర్పాటు చేసానతమని, చుట్టూ రక్షణ కల్పించి సోలార్ లైటింగ్‌తో పాటు పర్యటకులను ఆకర్షించే విధంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఆయన వెంట ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంపీవో శ్రీనివాసరావు, బుద్దిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా గౌరవ అధ్యక్షుడు ఆంతోటి నాగేశ్వరరావు, అధ్యక్ష, కార్యదర్శులు కొచ్చర్ల కమలారాణి, మారపాక రమేష్, మాజీ సర్పంచ్ బలరాం నాయక్, డీవైజీఎం బీబత్స, ఉఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ములకలపల్లిలో మువ్వా జన్మదిన వేడుకలు

*ములకలపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:*
మండల కేంద్రం ములకలపల్లిలో టిజిఐడి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్, జిల్లా నాయకులు బత్తుల అంజిల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు. అదే విధంగా ఫోన్‌లో మువ్వాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతిరెడ్డి, శనగపాటి రవి, శనగపాటి అంజి, పాలకుర్తి సుమిత్, ఖాదర్‌బాబు, నరుకుళ్ళ శివ, మహేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# వరద బాధితులకు ప్రభుత్వ సహాయం

మధిరరూరల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన వరద బాధితులకు ప్రభుత్వం నుంచి వచ్చిన సాయాన్ని మండల అధికారులు, పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు. మధిరలోని హనుమాన్ కాలనీ, ముస్లిం కాలనీ వరద బాధితులకు నిత్యావసర సరుకులకు మునిసిపల్ కమిషనర్ అహ్మద్ షఫీ ఉల్లా, తహసీల్దార్ రాళ్లబండి రాంబాబు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్, రెవెన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండల పరిధిలోని మాటూరుపేట గ్రామంలోని వరద బాధితులకు దుస్తులు, బియ్యం, వంట సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అయిలూరి నరేందర్‌రెడ్డి, స్థానిక నాయకులు మాదాల రామారావు, చిలువేరు బుచ్చిరామయ్య, తల్లపురెడ్డి నాగిరెడ్డి, తల్లపురెడ్డి కృష్ణారెడ్డి, నెల్లూరి రవి, గొరెముచ్చు విజయరావు, చిలువేరు శాంతయ్య, తుమ్మల కొండా, సాదం రాంబాబు పాల్గొన్నారు. అదేవిధంగా సిరిపురం గ్రామంలోని వరద బాధితులకు ప్రభుత్వం నుంచి వచ్చిన నిత్యావసర సరుకులను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు బీదీరాల వెంకటేశ్వర్లు, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, దుంపా వెంకటేశ్వర్‌రెడ్డి, మన్నేపల్లి గురునాథం, నంద్రు విజయరావు, చిన్నకోటారెడ్డి, రాయపూడి ప్రసాద్ పాల్గొన్నారు.

**మల్లాది ట్రస్టు, టీం కాంగ్రెస్ ఆధ్వర్యంలో...**

మధిర పట్టణంలో ముంపు బాధితులకు శుక్రవారం టీంకాంగ్రెస్, మల్లాది సేవా ట్రస్టు ఆధ్వర్యంలో కౌన్సిలర్ మల్లాది వాసు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర పట్టణంలో ప్రజలకు ఏకష్టం వచ్చినా మల్లాది సేవా ట్రస్టు, టీం కాంగ్రెస్ నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, నాయకులు దారా బాలరాజు పాల్గొన్నారు.





# వినాయక మండపాలకు ఉచిత విద్యుత్

## ఏడీఈ అనురాధ

మధిరరూరల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:

మధిర, ఎర్రుపాలెం మండలాల్లో వినాయక మండపాలకు విద్యుద్దీకరణ కోసం ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ట్రాన్స్‌కో ఏడీఈ ఎం.అనురాధ తెలిపారు. విద్యుత్‌శాఖ వారు నిర్దేశించిన నమూనా పత్రం నందు గణేష్ మండప వివరాలను పొందుపరిచి సంబంధిత ఏఈ కార్యాలయంలో అంద జేయాలని సూచించారు. ఈవిధంగా వివరాలను అందజేసి ఏఈ కార్యాలయం నుంచి అనుమతి పొందిన వారికి మాత్రమే ఉచిత విద్యుత్ వర్తింప జేయటం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని వినాయక మండపాల నిర్వాహకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# లక్ష్మీకాంతమ్మకు డాక్టర్ రామనాథం నివాళి

మధిరరూరల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:



మండల పరిధిలోని తొండలగోపవరం గ్రామంలో ఇటీవల మృతిచెందిన వాసిరెడ్డి లక్ష్మీకాంతమ్మ చిత్రపటానికి టీడీపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం శుక్రవారం నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, రవికుమార్‌లను పరామర్శించి ఓదార్చారు. కుటుంబసభ్యులకు సానుభూతి, సంతాపం తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

మధిరరూరల్, సెప్టెంబరు 6, ప్రభాతవార్త:

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను ఇద్దరు బాధితులకు శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, దారా బాలరాజు, పాటిబండ్ల సత్యంబాబు, బిట్రా ఉద్దండయ్య, పులిబండ్ల చిట్టిబాబు, కోట దేవిడ్, చేబ్రోలు కృష్ణ, పత్తేపురపు సంగయ్య, హన్మంతరావు, నాగనబోయిన రామారావు పాల్గొన్నారు.

# ఖమ్మం వరద బాధితులకు బోనకల్ భక్త బృందం సాయం

బోనకల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

ఇటీవల భారీ వర్షాల వల్ల ఖమ్మంలో మున్నేరు పరిసర ప్రాంతాల్లో మునిగి నిరాశ్రయులయ్యారు. వీరికి బోనకల్ శ్రీ షిరిడి సాయిబాబా భక్త



బృందం, భజన బృందం ఆధ్వర్యంలో శుక్రవారం వరద బాధితులకు 300 మందికి అన్నం పొట్లాలు, మినరల్ వాటర్, 50 మందికి దుప్పట్లు, కందు వాలు, అందజేశారు. ఈ సహాయ కార్యక్రమంలో వేమా లలిత, తెల్లాకుల రజిని, గెల్లా సుభాషిని, మండలి లక్ష్మి, కలవల కస్తూరి, మోర్ల మంగమ్మ, గాలి స్వప్న, పొన్నం ఉమ, నరెడ్ల తిరపతమ్మ, మోర్ల సుజాత, రైల్వే నిరోషా, కట్టంగూరి పద్మ, నేరెడ శిరీష, చింతల పద్మ, పాసం గులపాటి ప్రియ, కనగాల లీలా కుమారి, పోటు వెంకటేశ్వర్లు, ఉప్పర శ్రీను, మోర్ల శ్రీను, కళ్యాణపు సుధాకర్ తదితరులు బాధితులకు సాయం అందజేశారు.

# మున్నేరు బాధితులకు టిఎస్ యుటిఎఫ్ ఆపన్నహస్తం

బోనకల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

ఖమ్మం మున్నేరు వరద బాధితులకు టిఎస్ యుటిఎఫ్ ఆపన్నహస్తం అందించింది. బోనకల్ మండల ఉపాధ్యాయులు అందించిన సహకారం, ఖమ్మం జిల్లాలోని ఉపాధ్యాయులు అందరి సహకారంతో ఖమ్మం టిఎస్ యుటిఎఫ్ ఆఫీసులో వరద బాధితులకు కిట్స్ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వి.రాంబాబు, జిల్లా నాయకులు సదాబాబు, యుటిఎఫ్ బోనకల్ మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ, నాయకులు సిహెచ్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.








# వరద బాధితులకు ప్రభుత్వ కిట్ల పంపిణీ

- మున్సిపాలిటీలో 600 గ్రామీణంలో 600 మంది గుర్తింపు

మధిర సెప్టెంబర్ 06, ప్రభాతవార్త :

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇబ్బందులు పడిన కుటుంబాలకు



ప్రభుత్వం అందించే నిత్యావసర వస్తువుల కిట్‌లను శుక్రవారం అధికారులు ప్రజాప్రతినిధులు లబ్ధిదారులకు అందచేశారు. పట్టణంలోని హనుమాన్ కాలనీ, ముస్లిం కాలనీ బాధితుల కుటుంబాలను గుర్తించిన అధికారులు తొలుతగా 250 మందికి ఈ కిట్లను తాహశీల్దార్ రాళ్లబండి రాంబాబు, మున్సిపల్ కమిషనర్ షఫీ ఉల్లా స్థానిక కౌన్సిలర్లు నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అలాగే మండల పరిధిలోని సిరిపురం, రొంపిమళ్ల, మల్లారం, రాయపట్నం, దెందుకూరు, చిలుకూరు తదితర గ్రామాల్లో 600 మంది లబ్దిదారులను గుర్తించినప్పటికీ తొలుతగా 250 కుటుంబాలకు నిత్యవసర వస్తువుల కిట్లను అందచేసినట్లు అధికారులు తెలిపారు. గ్రామాల్లో రెవిన్యూ క్షేత్రస్థాయి సిబ్బందితోపాటు పంచయితీ కార్యదర్శులు స్థానిక నాయకులు ఈ పంపిణీలో పాల్గొన్నారు.

# రిటైర్డు ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలి

**పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు**

బోనకల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త

రిటైర్డు ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని పిఆర్టీయు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బోనకల్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మార్చి నెలలో రిటైర్డు అయిన ఉపాధ్యాయులకు బెనిఫిట్స్ ఇంత వరకు చేతికి అందకపోవడం శోచనీయమన్నారు. ప్రస్తుతం వరద బాధితులకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులంతా ఒకరోజు వేతనాన్ని విరాళాలుగా ఇచ్చి తమ మానవత్వాన్ని చాటుకున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయులు సమస్యలపై దృష్టి సారించి బదిలీలు ప్రమోషన్లను విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ బడులకు ఉచిత విద్యుత్‌ను అందించే ఉత్తర్వులు ఇవ్వడం శుభ పరిణామన్నారు. ప్రభుత్వ విద్యారంగం బలోపేతం కోసం అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా నిధులు కేటాయింపు పారిశుధ్య పనులు నిర్వహించేందుకు స్కావెంజర్ల నియామకం కోసం ఉత్తర్వులు ఇవ్వడం తాము స్వాగతిస్తున్నామని స్పష్టం చేశారు. పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టుల్లో తాత్కాలికంగా విద్యా వాలంటీర్లను నియమించడంపై ప్రభుత్వంపై దృష్టి సారించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన వెబ్ ఆప్షన్ బదిలీలో సాంకేతిక కారణాల వలన కొంతమంది ఉపాధ్యాయులకు నష్టం జరిగిందని, వారికి తగు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పుట్లూరి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్. రవికుమార్, జిల్లా, మండల నాయకులు కొమ్ము శ్రీనివాసరావు, కొనకంచి రామ్మోహన్, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి గణపతి ఉత్సవాలు



ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్6, ప్రభాతవార్త;
ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు వినాయక చవితి ఉత ్సవాలకు సిద్దమయ్యారు.నవరాత్రి ఉత్సవాలకు బొజ్జ గణపయ్య .భక్తుల పూజలందుకునేందుకు కొలువుతీరాడు.శనివారం నుండి వేడుకలు ప్రారంభించేందుకు జిల్లాలోని నగరాలు,పట్టణాలు, పల్లెల్లో వాడవాడలా వినాయక విగ్రహాల ప్రతిష్టలకు సంబంధించిన పనులు చురుకుగా సాగుతున్నాయి.ఒకవైపు పలు రకాల బొజ్జ గణపతులు వివిధ ఆకృతుల్లో రూపుదిద్దుకున్నాయి. రెండు,మూడు నెలల నుంచే విగ్రహాల తయారీలో రాజస్థానీలు నిమగ్నమయ్యారు.వీటిని వివిధ ఆకృతుల్లో అత్యంత సుందరంగా తయారు చేశారు.విగ్రహాలను భారీ పరిమాణంలోనే కాదు, చిన్ని గణపతులు సహితం కనువిందు చేసేలా తయారు చేశారు.ఉత్సవాల మండపాల వద్ద నవరాత్రులు కనువిందు చేసేందుకు భారీ సెట్టింగులు రూపొందిస్తున్నారు.' ఓ బొజ్జ గణపయ్యా..నీ బంటు నేనయ్యా' అంటూ ఏ శుభకార్యానికైనా ముందు విఘ్నాలు కలగకుండా ఉండాలని ఉండ్రాల్లయ్యని అందరూ భక్తిశ్రద్దలతో పూజిస్తారు.13న వినాయక చవితి పండుగను జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకునేందుకు భక్తులు సిద్దమయ్యారు.ఎంతో అందంగా, ఆకర్షణీయంగా ,వివిధ రకాలుగా ఎంతో నైపుణ్యంతో కళాకారులు వినాయకుడి విగ్రహాలను తయారు చేసి విక్రయిస్తున్నారు. ప్రతి వీధిలో పందిళ్ళు వేసి వినాయకుడి విగ్రహాలను ప్రతిష్టించడంతో పండుగ ఆరంభం కానుంది.పూజ సామాగ్రిలను పెద్దయెత్తున మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. భక్తులు పూజ సామాగ్రిని కొనుగోలు చేసుకుంటున్నారు.

**స్తంభాద్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు**

**వినోద్ లాహోటియా, ఉత్సవ సమితి అధ్యక్షుడు....**

ప్రతి సంవత్సరం వినాయక చవితి ఉత్సవాలు స్తంభాద్రి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్నాయి.
ఈ ఏడాది కూడా వీటిని ఘనంగా నిర్వహించేందుకు ప్రణాళికలు తయారు చేశాం.మైక్, విద్యుత్, పోలీస్, మున్సిపల్‌శాఖల అనుమతులు ఇప్పించే ందుకు ఉత్సవ మండపాల నిర్వహకులతో సమావేశం నిర్వహించాం. నగరంలో సుమారు 1200 మండపాల ఏర్పాటు చేయనున్నారు. నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఉత్సవ నిర్వాహకులు, భక్తులు సహకరించాలి.

## వరదల వల్ల నష్ట నివేదికను కేంద్రమంత్రికి అందజేత

**ఖమ్మం జిల్లాను ఆదుకోవాలని తాండ్ర వినోద్‌రావు వినతి**



ఖమ్మం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:
ఖమ్మంజిల్లాలో జరిగిన వరదల పరిస్థితిని ఇటీవల ఖమ్మంపట్టణం, పాలేరు నియోజకవర్గాల్లో కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించడానికి విచ్చేసిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహన్, రక్షణ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి బిజేపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్‌రావు వినతిపత్రాన్ని అందజేశారు. వరద ప్రాంతంలో పర్యటించి వాస్తవ పరిస్థితిని చూసి తయారుచేసిన నివేదికను బిజేపి ఖమ్మం జిల్లా శాఖ తరుపున మంత్రులకు అందజేశారు. అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని పంటలు దెబ్బతిన్నాయని కాయకష్టం చేసి వేసిన పంటలు నీటిపాలు అయ్యాయని కేంద్ర మంత్రులకు తాండ్ర వినోద్‌రావు వివరించారు. కేంద్రం నుంచి తక్షణమే నిధులను జిల్లాకు కేటాయించి రైతాంగాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వరదలు దాటికి సర్వం కోల్పోయిన వరద బాధితులను ఆదుకోవాలని ఆయన కేంద్ర మంత్రులకు విజ్ఞప్తి చేశారు.

## మట్టి వినాయక ప్రతిమలను పూజించాలి

**- ప్రతిఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలి**
**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 6 :
ప్రతిఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలని, మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను పూజించాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా జీఎం కార్యాలయ ప్రాంగణంలో ఆఫీసు సిబ్బందికి వినాయక మట్టి ప్రతిమలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ముందుతరాలకు అందించాలని మట్టి ప్రతిమలను వాడి పర్యావరణాన్ని కాపాడాలని పిలపునిచ్చారు. సింగరేణి యాజమాన్యం మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను ఉచితంగా అందజేస్తుందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని పర్యావరణానికి హాని కలగకుండా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం (సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎం (పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఐఈడీ) వెంకట్రావు, డీజీఎం(పర్చేజ్) శ్రీనివాసమూర్తి, డీజీఎం (ఫైనాన్స్ ) అనురాధ, పర్యావరణ అధికారి జే.శ్రీనివాసరావు, సెక్యూరిటీ ఆఫీసర్ కట్ల శ్రీనివాస్, పీఏ రాంబాబు, ఐఎన్‌టీయూసీ బ్రాంచి సెక్రెటరీ షాబుద్దీన్ పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు

**- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం : సిఐ ఉస్మాన్ షరిఫ్**

రఘునాథపాలెం సెప్టెంబర్ 06, ప్రభాతవార్త :



రఘునాథపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గణపతి ఉత్సవ కమిటీలు తప్పనిసరిగా అనుమతులు పొందాలని శాంతియుత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించుకోవాలని సిఐ ఉస్మాన్ షరిఫ్ సూచించారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్ ఆవరణంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మండలంలో చవితి ఉత్సవాలను పండుగ వాతావరణంలో జరుపుకోవాలని శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. విద్యాలయాల ప్రదేశాల్లో విద్యార్థులకు, వృద్దులకు సౌండ్ పొల్యూషన్ సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. వినాయకుడిని ప్రతిష్టించిన నాటినుంచి నిమజ్జనం రోజున డిజె లకు ఎట్టి పరిస్థితులలో అనుమతిలేదని అన్ని మండపాల నిర్వాహకులు ఒకేరోజు నిమజ్జనానికి ఏర్పాట్లుచేసుకోవాలని కోరారు.

## బసవ నారాయణ కుటుంబానికి పువ్వాడ పరామర్శ

రఘునాథపాలెం సెప్టెంబర్ 06, ప్రభాతవార్త :



రఘునాథపాలెం మండలం వి వెంకటాయపాలెం తొలి సొసైటీ మాజీఛైర్మన్ తెదేపా ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి అనారోగ్యంతో మృతి చెందిన కుతుంబాక బసవనారాయణ కుటుంబాన్ని శుక్రవారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సందర్శించి పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రాజకీయాలకతీతంగా మంచి పేరు ప్రతిష్టలు ఉన్నటువంటి ఆయన మరణం బాధాకరమని ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు. సతీమణి సరస్వతి కుమారులు శ్రీనివాసరావు, శ్రీధర్, శ్రీరామ్‌లను ఓదార్చి ధైర్యంగా వుంటామని తెలిపారు.

## ముంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరం

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:



ముంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు ముమ్మరంగా చేపడుతున్నట్లు నేలకొండపల్లి మండల ప్రత్యేక అధికారి, జిల్లా గనుల సహాయ సంచాలకులు సాయినాథ్ తెలిపారు. శుక్రవారం నేలకొండపల్లి మండలం రామచంద్రాపురం గ్రామంలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులన ప్రత్యేక అధికారి పర్యవేక్షించారు. మండలంలో అన్ని గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టి, వరదల కారణంగా ప్రజల ఇబ్బందులను పరిష్కరించినట్లు తెలిపారు. పంట నష్టం అంచనాలను వేసి, బాధితులకు పరిహారం అందజేతకు చర్యలు చేపట్టనున్నట్లు ఆయన అన్నారు.

# జర్నలిస్టులకు వద్దిరాజు రవిచంద్ర చేయూత

### వరద బాధిత జర్నలిస్టులకు నిత్యావసర సరుకులు పంపిణీ

### జర్నలిస్టు కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా నేనున్నా

### ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** జర్నలిస్టులకు ఏ సమస్య వచ్చినా నేనున్నానని మరోసారి చాటిచెబుతూ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వరద బాధిత జర్నలిస్టులకు చేయూతను అందించారు. భారీ వరదలకు ఖమ్మంలోని అనేక ప్రాంతాలు జలమయమై తీవ్ర నష్టానికి గురిచేశాయి. వరద దాటికి సర్వం కోల్పోయి కట్టుబట్టలే మిగిలిన పరిస్థితుల్లో పలువురు వరద బాధిత జర్నలిస్టుల కుటుంబాలకు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. వద్దిరాజు రవిచంద్ర నివాసంలో శుక్రవారం పలువురు జర్నలిస్టులకు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ జర్నలిస్టుల కుటుంబాలకు ఏ సమస్య వచ్చిన తను ఉన్నానని, గతంలో కూడా అనేక సందర్బాలలో జర్నలిస్టులకు తన వంతు సహాయ సహకారాలు అందించడం జరిగిందని, భవిష్యత్తులో కూడా జర్నలిస్టులపై ఏ కష్టం వచ్చినా తన వంతు సహకారం ఉంటుందన్నారు. వరదల వల్ల తీవ్ర నష్టం వాటిల్లిందని, వారికి చేదోడు వాదోడుగా అండగా ఉండాలన్న సంకల్పంతో వరద బాధితులకు ఉడత భక్తిగా తన వంతు సహాయం చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే(ఐజేయు), రాష్ట్ర కార్యదర్శి కె.రామనారాయణ,టియుడబ్ల్యూజే(టిజెఎఫ్)జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, డబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు సివిఆర్ శ్రీను, నగర అధ్యక్షులు యలమందల జగదీష్, యూనియన్ నగర అధ్యక్షులు బి.రాఘవ (ఐజేయు), నగర ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు అమ్మ ఉపేందర్, రాజు, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, వెంకటకృష్ణ, సాయి, ఉత్కంఠం శ్రీను, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## వరద బాధితులకు అన్నదానం

### బాలు చారిటబుల్‌ట్రస్ట్ ఆసరా

**ఖమ్మం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** నగరంలోని మంచికంటి నగర్‌లో వరద బాధితులు సహాయార్ధం బాలు చారిటబుల్‌ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరాశ్రయులుగా మిగిలిన వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. వరద వచ్చి ఐదు రోజులైనా వారి ఇంట్లో ఇప్పటికి పొయ్యి వెలగలేదు. వరద బాధితులకు సహాయం చేసేందుకు దాతలు ముందుకు వచ్చి బాధితులకు సహాయాన్ని అందజేస్తే బాగుంటోందని అభిప్రాయం వ్యక్తం చేశారు. బాధితుకుల అన్నివర్గాలు సంస్థలు ముందుకు వచ్చి చేయూత అందించాలని బాలు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కుక్కల ప్రవళిక, పి.వేణు, కె.సైదులు, పి.వీరస్వామి, కె.కాశయ్య, జి.చుక్కయ్య, సీతారాములు,కోటయ్య పాల్గొన్నారు.



## గురుదక్షిణ ఫౌండేషన్ యోగా సాధకులు వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ

**ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** నగరంలో గురుదక్షిణ ఫౌండేషన్ యోగా సాధకుల బృందం ఆధ్వర్యంలో కరుణగిరి ప్రాంతంలో రాజీవ్ గృహ కల్ప ఫస్ట్ ఫ్లోర్ సర్వం కోల్పోయిన మున్నేరు వరద బాధితులకు శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. చిరు సహాయంగా యోగ బృందం ఆర్థికంగా భాగస్వాములై 300 కుటుంబాలకు ఉదారభావంగా దుప్పట్లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యోగా జ్యోతి, సృజన, రేణుక, కిషోర్‌బాబు, దామోదర్, గోపాల్‌రావు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసర వస్తువులు పంపిణీ

**ఖమ్మంలీగల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** మున్నేరు వరద బాధితులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేయుటకు ఖమ్మం కోర్టు నుండి న్యాయవాదుల బృందం బయలుదేరారు. మన సోదర న్యాయవాద మిత్రులు మున్నేరు వరద బాధితులకు వారికి తోచిన విధంగా ఇచ్చిన ఆర్థిక సహకారంతో సుమారు 150 కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందించడం కోసం ఇట్టి సహాయం మున్నేరుకు ఆనుకొని ఉన్న దంసలాపురం కాలనీ వాసులకు బియ్యం, నూనె,దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు జనవిజ్ఞాన వేదిక చేయూత




**ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** ఖమ్మం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నయా బజార్ నందు చదువుతున్న విద్యార్థులు మున్నేరు పరివాహక ప్రాంతంలో నివసిస్తూ ఉండటం వల్ల ఇటీవల వచ్చిన వరదలకు సర్వం కోల్పోవడం జరిగింది. ఈ విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక ఖమ్మం జిల్లా, పాఠశాల సిబ్బంది పిల్లలకు వారి కుటుంబాలకు దుప్పట్లు, బట్టలు, నిత్యవసరాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోహన్, రామారావు, టి.శివన్నా రాయణ, అలవాల నాగేశ్వరరావు, రాఘవయ్య, డాన్‌బాస్కో, రామకృష్ణ, సీతారామారావు, ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులకు అన్ని విధాల తోడ్పాటు అందిస్తామని వారికి కావాల్సిన పుస్తకాలు, స్కూల్, బ్యాగులను కూడా అందిస్తామని రాష్ట్ర కార్యదర్శి అలవాల నాగేశ్వరరావు తెలియజేశారు.

## మానవత్వం చాటుకున్న సాయినాథ్ బృందం



### - స్వచ్ఛందంగా బాధితులకు సరుకులు పంపిణీ

**క్రైమ్ ఖమ్మం సెప్టెంబర్ 06, ప్రభాతవార్త :** వరద బాధితులకు మేము సైతం ముందుంటామని ఆదర్శంగా నిలిచి ఫోర్స్ ఫర్ ఆల్ టీం కొండ సాయినాథ్ బృందం మానవత్వాన్ని చాటుకొని స్వచ్ఛందంగా బాధితులకు సరుకులు పంపిణీ చేశారు. వర్షాల వల్ల సర్వం కోల్పోయి నిరాశ్రయులైన నిరుపేదలను అక్కున చేర్చుకొని సంయుక్తంగా బృందం సభ్యులు అవసరమైన నిత్యావసర వస్తువులను అందచేసి చేయూత అందించారు. నగరంలో నాలుగు రోజులుగా దుస్తులు ఇతర సామాగ్రి బాధిత ప్రాంతాలైన మంచికంటినగర్, బొక్కలగడ్డ, సారధినగర్, కాల్వొడ్డు ఏరియాల్లో విస్తృతంగా పర్యటించి వారి వివరాలను సేకరించి తోచిన రీతిలో ఆదుకున్నారు. ఈ బృందం నిర్వాహకులు కొండ సాయినాథ్ , మైలవరపు దీక్షిత్, సుంకర వీరేంధర్, బాణోత్ రాం ప్రసాద్, నల్లగట్ల రవివర్మ టీం గా ఏర్పడి వరద బాధితుల్ని ఆదుకోవడం జరిగింది.

## వరద బాధితులకు నిత్యావసర సరకులు పంపిణీ

**ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**



నగరం చుట్టు పక్కల వరద ప్రభావిత ప్రాంతాలైన రామన్నపేట, ధంసలాపురం, మున్నేరు ప్రాంతాల్లో రోటరి క్లబ్ ఖమ్మం, రోటరీ క్లబ్ సెంట్రల్ ఇన్నర్ వీల్ సభ్యులు సంయుక్తంగా 2500 మందికి నిత్యావసర వస్తువుల కిట్లను ఉచితంగాపంపిణీ చేశారు. ఒక్కో కిట్లో 5కిలోల బియ్యం, 2కిలోల రవ్వ, వంట నూనె, చక్కెర, ఉప్పు, పప్పు, ఉల్లిపాయలు, బంగాళదుంపలు, సబ్బులు మొదలైన సరుకులు రూ.1000/-లు విలువ కలిగిన ఉన్నాయి. నిత్మావసర వస్తువుల ప్యాకెట్స్ వరద బాధితులకు పంపిణీ చేయడంలో రోటరి ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150లోని వివిధ రోటరి క్లబ్ ఆర్థిక సహాయ సహకారాములతో స్థానిక స్వచ్ఛంద సంస్థల కార్యకర్తల సేవలను ఉపయోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో రోటరి జిల్లా గవర్నర్ అర్జిఎన్ కె.శరత్ చౌదరి,డిస్ట్రిక్ గవర్నర్ ఎలెక్ట్ ఆర్టిఎన్ డా.రాంప్రసాద్, పోస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మల్లాది వాసుదేవ్, స్థానిక క్లబ్ అధ్యక్షులు ఎన్.రవీంద్రనాథ్, జి.రాంబాబు, క్లబ్ కార్యదర్శులు హరిశ్రీనివాస్, ఎస్.ప్రవీణ్, సీనియర్ రోటేరియన్లు, డిప్యూటీ గవర్నర్ దొడ్డపనేని సాంబశివరావు, అసిస్టెంట్ గవర్నర్ పలివెల భూషణ్‌రావు, కె.కొండల్‌రావు, పసుమర్తి రంగారావు, కాళ్లపాపారావు, ఐ.రామకృష్ణ, కోటేరు వెంకటరెడ్డి, బొడ్డు సుధాకర్ మొదలైన రోటరీ ఇన్నర్ వీల్ అధ్యక్షులు స్వర్ణలత, పిడిసి శరీదేవి, సభ్యులు విజేత, కమల, ప్రమీల, జానాబాయి, కవిత తదితరులు స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




## పోషణ మహోత్సవం

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 6 :



మణుగూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం సెక్టార్ పరిధిలోని మణుగూరు-1, 4, రాజుపేట-1 అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సుశీల, అంగన్‌వాడీ టీచర్లు మల్లీశ్వరి, సుజాత, లక్ష్మి, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మట్టి గణపతుల పంపిణీ

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 6 :



మొల్ల స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉదయం స్థానిక సురక్షాబస్టాండ్ వద్ద పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా ఉచితంగా మట్టి గణపతులను పంపిణీ చేయనున్నట్లు శుక్రవారం తెలిపారు. ప్రతిఒక్కరు మట్టి గణపుతులను పూజించి పర్యావరణాన్ని రక్షించాలని, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు కోరారు.

## వెహికిల్ కోసం టెండర్ల ఆహ్వానం

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 6 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో వాహనాల నిర్వహణ కోసం టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ఏరియా పీకేఓసీ నందు నిర్వాహణ కొరకు నాన్‌ఏసీ టూవీల్ డ్రైవ్ హార్డ్‌టాప్ జీప్ కొరకు టెండర్లు ఆహ్వానిస్తున్నామని, ఈనెల 9 సాయంత్రం 4:30గంటలలోపు ధరఖాస్తులు అందజేయాలని ఆయన తెలిపారు.

## బీటీపీఎస్‌లో ఖాళీగా ఉన్న పోస్టులకు డీపీసీ నిర్వహించాలి

- యూనియన్ నాయకుల వినతి

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 6 :



భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్)లో సాంక్షన్ పోస్టులు మంజూరుచేసి ఓఅండ్ఎం కార్మికులకు పదోన్నతులు కల్పించడంతో పాటు ఖాళీ ఉన్న పోస్టులకు డీపీసీ నిర్వహించాలని కోరుతూ తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం బీటీపీఎస్ సీఈ బిచ్చన్నను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ వి.ప్రసాద్, ఉపాధ్యక్షులు పి.శేఖర్‌బాబు, ఎం.శ్రీహరి, వీరబాబు, నర్సింహారావు, వినయ్, శ్రీనివాస్, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వరదలను రాజకీయం చేయవద్దు

- ముందు ప్రజలకు మేలు జరిగేలా చూడాలి
- మండలంలోని వాగుల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరుచేయాలి
- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 6 :



వర్షాలు వరదలతో ప్రజలు ఎంతో నష్టపోయారని వరదలను రాజకీయం చేయవద్దని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వరదల వలన ప్రజలకు తీవ్రమైన నష్టం జరిగిందని, ప్రభుత్వం అన్నిరకాలుగా ఆదుకోవాలన్నారు. ప్రతి రాజకీయపార్టీ ముందు ప్రజలకు మేలు జరిగేలా చూడాలన్నారు. మండల కేంద్రంలోని కోడిపుంజులవాగు, మణుగూరు పట్టణంలోని కట్టువాగు, మొట్లవాగుల వలన వరదలు ఇండ్లను ముంచాయని, ఈ వాగుల అభివృద్ధి కోసం రాష్ట్రప్రభుత్వం భారీగా నిధులు మంజూరుచేయాలన్నారు. వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు ప్రభుత్వం నష్టపరిహారం అందజేయాలని అన్నారు. వరద ప్రభావిత గ్రామాల్లో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పర్యటిస్తూ ప్రజలకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారని, హైదరాబాద్ నుంచి కొంత ఆలస్యంగా ఎమ్మెల్యే రావడంతో కొందరు అపార్థం చేసుకున్నారని అన్నారు. స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో వరదల వలన నష్టపోయిన ప్రజలకు సహాయసహకారాలు అందజేయాలని ఆయన కోరారు. త్వరలోనే కట్టువాగు, మొట్లవాగు, కోడిపుంజులవాగుల అభివృద్ధి నిధుల కోసం రాష్ట్రమంత్రులను, జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, దుర్గ్యాల సుధాకర్, సోందె కుటుంబరావు, రమేష్‌లు పాల్గొన్నారు.

## స్నేహితురాలి తల్లి వైద్యఖర్చులకు పూర్వవిద్యార్థుల ఔదార్యం

అశ్వాపురం, సెప్టెంబర్06, ప్రభాతవార్త.



ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం మండలంలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ వృత్తి చేపట్టి దేశ అత్యున్నత పదవులు ఉపరాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా విశిష్ట సేవలందించిన స్వర్గీయ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, విద్యార్థుల అజ్ఞానాన్ని పారదోలి విజ్ఞానం వైపు మళ్ళిస్తూ, వారు అన్నిరంగాలలో రాణించేలా తీర్చిదిద్దుతూ, దేశ భవిష్యత్తుకు భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతున్న టీచర్ల గురుతర బాధ్యత అమోఘమన్నారు. చిన్నారులు దేశభక్తి గీతాలతో, నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి కో ఆప్షన్‌సభ్యులు కమటం వెంకన్న, ప్రధానోపాధ్యాయులు కొండవీటి గోపీవరప్రసాద్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, డాక్టర్ వీరభద్రం, మంజుల, ఉషశ్రీ, కృష్ణమూర్తి, అనురాధ, పిడి సత్తిబాబు, చిట్టిబాబు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా వుంటుంది

అశ్వాపురం, సెప్టెంబర్05, ప్రభాతవార్త.



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు, ఇండ్లు కూలిన బాధితులకు అధైర్య పడకండి ప్రభుత్వం అండగా వుంటుందని పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు బాధితులకు భరోసా కల్పించారు. గురువారం ఆయన వరద ముంపుకు గురైన ప్రాంతాలను సందర్శించారు. ఇసుకవాగు, లోతువాగులపై నిర్మిస్తున్న వంతెనలు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో స్పందించిన ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయించి వెంటనే పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. మల్లెలమడుగు లోతట్టు ప్రాంతంలో వరదముంపుకు గురైన ఇండ్లను పరిశీలించారు. ముప్పు మహేశ్ పూరిల్లు కూలిపోవడంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. పంట నష్టపోయిన రైతుల పొలాలను వ్యవసాయాధికారులచే సర్వే చేయించి పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత, మొండికుంట మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్, గొందిగూడెం మాజీ సర్పంచ్ పాయం భద్రమ్మ, మాజీ ఎంపీటీసీ కొర్సా ముత్తమ్మ, ఊసా అనిల్, ఆవుల రవి, సురకంటి వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ శ్రేణుల కమీషన్‌ల కక్కుర్తితో నిలచిన వంతెన నిర్మాణాలు

అశ్వాపురం, సెప్టెంబర్05, ప్రభాతవార్త.



బీఆర్ఎస్ శ్రేణులు కమీషన్లకు కక్కుర్తి పడటంవల్లనే మండలంలోని ఇసుకవాగు, లోతువాగులపై నిర్మిస్తున్న వంతెనలు అర్ధాంతరంగా ఆగిపోయాయని మొండికుంట మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ ఆరోపించారు. గురువారం ఆయన గొందిగూడెం సమీపంలోని ఇసుకవాగుపై వంతెన నిర్మిస్తూ, కాంట్రాక్టర్ అర్ధాంతరంగా నిలిపివేసిన పనులను గొందిగూడెం యువజన నాయకులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు కమీషన్లకు కక్కుర్తిపడి, కాంట్రాక్టర్‌ను బెదిరించడం, బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే నిలిపివేశాడని, కమీషన్ల కోసం కాంట్రాక్టర్లను బెదిరించే నైజం బీఆర్ఎస్ నాయకులకే చెల్లుతుందని, అందుకనే నియోజకవర్గ ప్రజలు ఎన్నడూ లేని విధంగా 35వేల మెజార్టీతో పాయం వెంకటేశ్వర్లును గెలిపించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే ముందు గతాన్ని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గొందిగూడెం యువజన నాయకులు పాయం రాజేష్, చాప ప్రవీణ్, తెల్లం బాపనయ్య, సోయం ప్రసాద్, పొడియం మహేంద్ర, పూనెం మనోజ్, సనప బాలరాజు, కొర్సా నరేష్, కొమరం జమీందార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుని దాతృత్వం

ముంపు బాధితులకు ఆర్థిక సాయం

చింతకాని ప్రభాతవార్త



మండల పరిధిలో నేరడ గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్‌నాయకులు చెవుల తిరుపతిరావు ముంపు బాధితులకు ఆర్థిక సాయం అందించి దాతృత్వం చాటుకున్నారు. శుక్రవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కూరపాటి అనంతరాజుకు 5వేల రూపాయలను అందించారు. అతని కుమారుడు చెవుల పవన్ కూడా తాను దాచుకున్న 1050 రూపాయాలను అందించారు. అతి చిన్న వయసులో సాయం చేయాలనే రావడం అభినంధించాల్సిన విషయం అని అన్నారు.

# నవరాత్రులకు సిద్ధమైన విఘ్నేశ్వరుడు

**-ఇల్లెందులో గణేశ నవరాత్రులకు 300పైగా మండపాలు**

**-ఏర్పాట్లలో నిమగ్నమైన పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలు**

**-డీజేలకు లేని అనుమతులు..ప్రశాంతంగా నిర్వహించాలని పోలీసుల హెచ్చరికలు**

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

నవరాత్రుల ఉత్సవాలకు ఇల్లెందు పట్టణంతో మండల వ్యాప్తంగా గణేశ్ ఉత్సవకమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లను పూర్తి చేసుకున్నారు. ఇల్లెందు పట్టణంలో సుమారు 300కు పైగా మండపాలలో గణేష్ మండపాలను ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఇప్పటికే పోలీసులు ఆయా మం డపాల కమిటీ సభ్యులతో పోలీసులు సమావేశం సైతం ఏర్పాటు చేసి సలహాలు, సూచనలను, మండపాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డీఎస్పీ చంద్రబాను ఆధ్వర్యంలో సమావేశం సైతం ఏర్పాటు చేయడం జరిగింది. పూజా మండపాల వద్ద ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అల్లర్లు, ఇబ్బందికలిగే విధంగా కార్యక్రమాలను చేపట్టొదని సైతం హెచ్చరించారు. ఈ క్రమంలో ఆయా వార్డుల్లో ఏర్పాటు చేసిన విగ్రహ మండపాలకు సంబంధించి కమిటీ సభ్యులు యువతకు ప్రత్యేకంగా జాగ్రత్తలను పాటించాల్సిందిగా సూచిస్తున్నారు. ఈ సంవత్సరం గణేషుడి నవరాత్రుల సందర్భంగా వివిధ రూపాలలో లంబోధరుడు పూజలను అందుకోనున్నారు. శనివారం మండపాలలో కొలుదుధీరనున్న విఘ్నేశ్వరుడికి భక్తుల పూజలను అందుకొని నవరత్రులు భక్తుల సేవలను పొంది భక్తులను ఆశీంచనున్నారు. ప్రతి యేటా గణేష్ నవరాత్రుల సందర్భంగా తాము చేసే పూజలకు పరవశించిపోయి తామందరినీ చల్లగా చూస్తున్నాడని అన్ని విఘ్నాలను తొలగించి సుఖసంతోషాలతో ఉంచుతున్నాడని భక్తులు పేర్కొంటున్నారు. గణేష్ నవరత్రాల సందర్భంగా పూలకు, డెకరుషన్స్‌కు, లైటింగ్, సౌండ్ సిస్టమ్, టెంట్ హౌస్‌లకు సంబందిత వ్యాపారుల చేతినిండి పనిదొరికిందనే చెప్పొచ్చు. ఇక పూజారులు సైతం బిజీబిజీ అనే చెప్పొచ్చు ఒక్కో పూజారి నాలుగైదు మండపాలలో పూజలు చేసేందుకు సిద్ధమవ్వడం గమనార్హం. గణేష్ నవరాత్రుల సందర్భంగా ముఖ్యంగా యువత మండపాల వద్ద సందడిగా గడపనున్నారు.






# ఆదివాసీ పోరాటాల దిక్సూచి జివ్వాజి

*గుండాల, ప్రభాతవార్త:*

ఆదివాసీ హక్కుల సాధన కోసం జరిగిన పోరాటాలలో జివ్వాజి లక్ష్మీనారాయణ ఇచ్చిన స్పూర్తి ఎప్పటికీ మరువలేమని ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బనాయకులు అన్నారు. శనివారం జివ్వాజి లక్ష్మీనారాయణ 6వ



వర్థంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన వర్థంతి సభలో నాయకులు మాట్లాడుతూ గిరిజన బిడ్డలు ఆడవులను నమ్ముకుని ఎన్నో దశాబ్దాలుగా బ్రతుకుతున్నారని అన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వాలు అటవీ హక్కుల పేరుతో గిరిజనులు సాగుచేసుకుంటున్న భూములను స్వాదీనం చేసుకుంటూ వారికి జీవనాధారం లేకుండా ఉక్కుపదం మోపుతున్నారని అన్నారు. అంతే కాకుండా అటవీ సంపదను మొత్తం కార్పోరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తూ కార్పోరేట్ పెట్టుబడి దారులకు రెడ్‌కార్పెట్ పరస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆదివాసీలు ఆదివాసీ హక్కుల రక్షణకు మిలిటెంట్ ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిటి వెంకటేవ్వర్లు, మండల అధ్యక్షుడు గోవింద్, నరసింహారావు, పూనెం శ్రీను, యాత్‌నాయకులు మోకాళ్ల కన్నయ్య, చింత వెంకటేశ్వర్లు, సాంబయ్య, బొబ్బిలి రమేశ్, సాహెబ్, రాజు పాల్గొన్నారు.

# ఎన్ని కష్టాలెదురైనా ప్రభుత్వ పథకాలు కొనసాగుతాయి: ఎమ్మెల్యే

**-104 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కుల అందజేత**

*ఇల్లెందు, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ఆగవని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం ఇల్లెందు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీముభార్ చెక్కులను, సీఎంఆర్ఎఫ్ 104 మంది లబ్దిదారులకు రూ.64లక్షలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గడిచిన కొద్దిరోజులుగా భారీ వర్షాల నేపథ్యంలో వరదలతో ముంపు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను నష్టాలను చవిచూశారని అన్నారు. అంతే కాకుండా ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో ఇళ్లు కూలిపోవడం, పంట నష్టాలు చోటుచేసుకున్నాయని అందులో బాగంగా ఖమ్మం జిల్లాలో స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించి వరద ముంపు ప్రాంతాలలో పర్యటించారని గుర్తు చేశారు. ఈ క్రమంలో వరద ముంపు బాధితులను, రైతులను ఆదుకునేందుకకు ప్రభుత్వం సిద్దంగా ఉందని ఇప్పటికే సహాయక చర్యలను చేపట్టి సహాయ సహకారాలను అందిస్తుందని అన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందించే సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం గొప్పవిషయమని ఎటువంటి సమస్యలు తలెత్తిన ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనను ప్రజలు స్వాగతిస్తున్నారని ప్రభుత్వంకు అండగా ప్రజలు నిలుస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. వార్షకాలం నేపథ్య నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియోల్, మడుగు సాంబమూర్తి, మండల రాము, ఎదలపల్లి అనసూయ్య, ఆరెం కిరణ్, జాఫర్, సైదులు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



# పర్యావరణ హితం సింగరేణి లక్ష్యం: జీఎం

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*

పర్యావరణ హితమే లక్ష్యంగా సింగరేణి ముందుకు సాగుతుందని అందలో బాగంగానే ప్రతి సంవత్సరం మట్టి ప్రతిమతో కూడిన గణేషులను అందిస్తున్నామని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఇల్లెందు ఏరియాలోని సింగరేణి ఉద్యోగులకు, కార్మికులకు, పట్టణ ప్రజలకు సింగరేణి ఆధ్వర్యంలో మట్టి ప్రతిమలను అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమతో కూడిన వినాయకుడిని మాత్రమే పూజించాలని అన్నారు. అలాకాదని రసాయనాలతో తయారు చేసిన వినాయకులను పూజించడం వల్ల పర్యావరణం దెబ్బతినే అవాశం ఉందని అన్నారు. భావితరాలకు బంగారు పర్యావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలనే పూజించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ మన్యం మోహన్‌రావు, అధికారుల సంఘం ప్రతినిధి శ్రీనివాసరావు, పర్యావరణ అధికారి ధనుంజయ్‌రెడ్డి, ప్రాతినధ్య సంఘం నాయకులు జె.వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్, సీనియర్ పర్సనల్ అధికారి సాయిస్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# బకాయి వేతనాలను ఇప్పించాలని వినతి

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

ఇల్లెందు ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న స్వీపర్స్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్స్, ఎక్స్ టెక్నిషియన్ తదితర 20 మందికి నాలుగు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇఫ్టూ నాయకుడు యాకూబ్‌షావలి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమస్యలను స్వయంగా ఎమ్మెల్యేకు విన్నవిస్తూ జిల్లాలోని ఇల్లెందు, మణుగూరు, పాల్వంచ, కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలలో కాంట్రాక్టు తీసుకున్న వ్యక్తి నాలుగు నెలలుగా వేతనాలను చెల్లించడం లేదన్నారు. వేతనాలు లేక సిబ్బంది తీవ్ర ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. సిబ్బంది నుంచి పీఎఫ్‌కు సంబందించి ఒక్కొక్కరి నుంచి రూ.2000కట్‌చేస్తున్నాడని ఐనప్పటికీ చాలామందికి పీఎఫ్ పుస్తకాలు, పీఎఫ్ చెల్లింపులకు సంబందించి సైరన ఆదారాలను చూపించడం లేదన్నారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సదరు కాంట్రాక్టురుతో సంప్రదించగా రెండు మూడు రోజులలో ఎమ్మెల్యేతో కలసి మాట్లాడునున్నారని సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ ఇల్లెందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, సుజాత, లక్ష్మి, శ్రీను, సుమలత, రాము, ఝాన్సీ, వెంకటమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లెందు ఏరియా సింగరేణి వార్షిక క్రీడల ప్రారంభం

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*

సింగరేణి ఇల్లెందు ఏరియా 2024-2025 వార్షిక క్రీడలను ఇల్లెందు ఏరియా జీఎం జాన్.ఆనంద్ ప్రారంభించారు. స్థానిక సిఈఆర్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన వార్షిక క్రీడల కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ క్రీడలు మాసికంగా, శారీరకంగా ఎంతో ఉత్సాహాన్ని ఇస్తాయన్నార. సింగరేణి వివిధ డిపార్ట్‌మెంట్స్, గనులలో పనిచేసే కార్మికులు ఈ క్రీడాపోలలలో పాల్గొని ఏరియా స్థాయిలోనే కాకుండా, రిజియన్, జోనల్, కోల్‌ఇండియా స్థాయిలో రాణించి ఇల్లెందు ఏరియాకు గుర్తింపు తీసుకురావాలన్నారు. అనంతరం ఇల్లెందు ఏరియాకు నూతనంగా కేటాయించిన వెయిట్ లిఫ్టింగ్, బాడిపిల్డింగ్ క్రీడా సామాగ్రిని ప్రారంభించారు. ఈ క్రమంలో ఏరియాలో శనివారం ప్రారంభమైన షటిల్, టేబుల్ టెన్నిస్, బాడీబిల్డింగ్ తదితర క్రీడల్లో పాల్గొనే కార్మికులకు శుశాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ జీవి. మోహన్‌రావు, అధికారుల సంఘం ప్రతినిధి శ్రీనివాస్‌రావు, గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిథ్య సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, సీనియర్ పర్సనల్ అధికారి సాయిస్వరూప్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ రమేశ్‌సింగ్, జనరల్ కెప్టెన్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.





# ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త):
ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని నియోజకవర్గం నుండి ఉత్తమ పురస్కారాలను అందుకున్న ఉపాధ్యాయులను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ దంపతులు శుక్రవారం



ఘనంగా సన్మానించారు. మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉత్తమ అవార్డు గ్రహీతలను సన్మానించి జ్ఞాపకలను అందజేశారు. వీరితో పాటు నియోజకవర్గంలోని ఐదు మండలాల



ఎంఇఒలను కూడా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ విద్యా రంగానికి, వైద్య రంగానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఐదు సంవత్సరాల కాలంలో అన్ని సౌకర్యాలు కల్పించి ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దే విధంగా కృషిచేస్తానని అన్నారు. ఇందుకు గాను ఉపాధ్యాయులందరూ అంకితభావంతో పనిచేసి మంచి ఫలితాలు సాధించి మన నియోజకవర్గానికి మంచి గుర్తింపు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు, హెచ్ఎంలు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన పంట నష్టాన్ని అంచనా వేయాలి

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త):
మండలంలోని గుమ్మడవల్లి పెద్దవాగు ప్రాజెక్టు గండి పడి నష్టపోయిన పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక త్వరితగతిన సిద్ధం చేయాలని మండల వ్యవసాయ అధికారులకు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సూచించారు. శు క్రవారం స్థానిక ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ ఇటీవల భారీ వర్షాలకు పెద్దవాగు గండి పడి దిగువన ఉన్న పంట పొలాలు దెబ్బతిని సంబంధిత రైతులు నష్టపోవడం జరిగిందని అన్నారు. నష్టపోయిన బాధితుల వివ రాలను నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ.ఓ. శివ రామకృష్ణ, ఎఇఒలు పాల్గొన్నారు.



# గణేష్ మట్టి విగ్రహాలు పంపిణీ

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త):
వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం అశ్వారావుపేటలో భక్తులకు మట్టితో తయారు చేసిన గణపతి ప్రతిమలను పంపిణీ చేయడం జరిగింది. కెమిలాయిడ్స్, హెర్బెక్స్ మరియు వికాస



తరంగణి ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన సెంటర్లో భక్తులకు కెమిలాయిడ్స్ మేనేజర్ సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా మట్టి గణపతివిగ్రహాలు పంపిణీ చేశారు. అదే విధంగా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో లయన్ సభ్యులు కంచర్ల రమేష్ ఆర్థిక సహాయంతో మట్టి వినాయక ప్రతిమలు మరియు పూజా వ్రత కల్ప పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని సిఐ కరుణాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దూబగుంట్ల దుర్గారావు, జల్లిపల్లి శ్రీరామమూర్తి, సంకా ప్రసాద్, పార్వతి, యుఎస్ ప్రకాషరావు, సుబ్రహ్మణ్యం, చలపతిరావు, కోటగిరి మోహన్‌రావు, సీతారామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతకు సన్మానం

దమ్మపేట, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త):
టీచర్స్ డే పురస్కరించుకొని ఉత్తమ లెక్చరర్‌గా అవార్డు స్వీకరించిన దమ్మపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల లెక్చరర్ ఎల్ ఉపేందర్‌ను



శుక్రవారం ఘనంగా సత్కరించడం జరిగింది. ఫోర్త్ జోన్‌లో సాంఘిక విద్యాలయాల సంస్థ ఫిజిక్స్ విభాగంలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ లెక్చరర్‌గా ఉపేందర్ ఎన్నికయ్యారు. ఈ క్రమంలో స్థానిక కళాశాలలో ఆయనను కళాశాల ప్రిన్సిపాల్ కన్నెకంటి వెంకటేశ్వర్లు, అధ్యాపకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత శిఖరాలలో ఉంచాలని అనేక రంగాలలో వారిని తీర్చిదిద్దిన ఉపేందర్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విశ్వనాథ్‌కుమార్, జువాలజీ లెక్చరర్ ఉషారత్నం, ఎం ధర్మారావు, మదన్‌లాల్, విద్యాసాగర్, కె శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, అనిల్, సుమన్, సునీత, వీరమ్మ, నారజు, రమణయ్య, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్‌పై హర్షం

దమ్మపేట,ఏజెన్సీ,సెప్టెంబర్ ,6,(ప్రభాతవార్త ;
తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ సర్కార్ ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్‌కు ఉపాధ్యాయదినోత్సవం రోజు ఉత్తర్వులు జారీ చేయటం హర్షణీయమని అశారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కె.వి.సత్యనారాయణ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన



హామీలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని, ఇప్పటికే రెండు లక్షల రుణమాఫీ చేసిందని మిగిలిన అన్ని సంక్షేమ పథకాలు అమలుచేస్తుందన్నారు. ప్రజా పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు.




# మట్టి గణేష్ విగ్రహాల పంపిణి

దమ్మపేట,ఏజెన్సీ,సెప్టెంబర్ ,6,(ప్రభాతవార్త ;
వినయక చవితి పండుగా సందర్భంగా మేము సైతం ఫౌండేషన్



ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం వినాయకుని మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరావు ముఖ్య అతిధిగా పాల్గొని వినాయకుని మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకుని మట్టి విగ్రాహాలను పూజించాలని మేము సైతం పౌండర్ తంబళ్ళ రవి తెలిపారు. ఈకార్యక్రమంలో విజయ మారుతి శర్మ, దారా నాగేశ్వరవు, విశ్వేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ రైతులకు న్యాయం చేయాలి

## కేంద్రమంత్రికి రైతు సంఘం వినతి

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త):
పామాయిల్ సాగు చేస్తున్న రైతులకు న్యాయం చేయాలని, కనీస



మద్దతు ధర కల్పించాలని కోరుతూ పామాయిల్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలపాటి రామచంద్రప్రసాద్ ఆధ్వర్యంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివ రాజ్‌సింగ్ చౌహాన్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంత్రిని కలిసి టన్ను పామాయిల్‌కు కనీస మద్దతు ధర రూ. 20వేలు ఉండేలా చూడాలని, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ట్రైబల్ వెల్ఫేర్ ఆర్గానిక్ ఫార్మింగ్‌ను అశ్వారావుపేటలో ఏర్పాటు చేయాలని కోరారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో రైతు నాయకులు బండి భాస్కర్ తదితరులు ఉన్నారు.

# గాయపడ్డ విలేకరికి లయన్స్ క్లబ్ ఆర్థిక సహాయం

తల్లాడ, సెప్టెంబర్ 06, (ప్రభాతవార్త
మండల పరిధిలోని బిల్లుపాడుకు చెందిన ఓ దిన పత్రికా విలేకరి నారపోగు ప్రసాద్‌కు శుక్రవారం తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బెల్లంకొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఇటీవల ప్రసాద్ కాలికి గాయం కాగా ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా పిడిజి తీగల మోహన్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకుని నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, ట్రెజరర్ శీలం వెంకటరెడ్డి, లయన్ మిత్రులు పొట్టేటి అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైరా ప్రజల సహకారంతో మున్నేరు వరద బాధిత కుటుంబాలకు సిపిఎం ఆధ్వర్యంలో దుస్తులు, నిత్యవసర పంపిణీ

వైరా, సెప్టెంబర్06,ప్రభాతవార్త:
శని, ఆదివారాల్లో కురిసిన భారీ వర్షాల మున్నేఉ వరద బాధిత కుటుంబాలకు సిపిఎం పిలుపు మేరకు వైరా బోడపూడి భవన్‌కు అనేక



మంది తమకు తోచిన విధంగా వస్తురూపంలో అందజేయడం జరిగింది. శుక్రవారం సిపిఎం పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చా మణి, బొంతు సమత, కమిటీ సభ్యులు కొంగర సుధాకర్, ప్రజాసంఘాల నాయకులు, మాడపాటి సుజాత, యనమద్ది రామకృష్ణ, వివేక్, రాజేష్, బృందం ఖమ్మంలో బాధితులకు అందజేయడం జరిగింది. వస్తు రూపంలో సహకరించిన ప్రతిఒక్కరికి సిపిఎం జిల్లా కార్యదర్శి వరనగ సభ్యులు బొంతు రాంబాబు, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ ధన్యవాదాలు తెలిపారు.

## మట్టి విగ్రహాలు వితరణ

వైరా, సెప్టెంబర్06,ప్రభాతవార్త:
వాణి వివేకానంద విద్యాలయంలో వైరాలో శుక్రవారం వినాయక వ్రతాలను చాలా ఘనంగా నిర్వహించారు. రేపటి నుండి మొదలయ్యే



వినాయక చవితి పండుగ హిందువులకు తొలి పండుగ భద్రపద శుద్ధ సమితి రోజున వినాయకుడు జననం జరిగిందని, కొంతరు విశ్వేశ్వరుడు పుట్టినరోజున వినాయక సమితి పండుగను జరుపుకుంటున్నారు. పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ వంద మంది విద్యార్థులకు, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు వినాయకుని మట్టితో చేసిన విగ్రహాలను పంచిపెట్టడం జరిగిందని, దీనివలన వాతావరణ కాలుషనయం కోరుకుంటూ కాపాడవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ వాణి, పాఠశాల కన్వీనర్ గింజుపల్లి జనార్ధన్, తెలుగు ఉపాధ్యాయులు జయలక్ష్మి, ప్రసాద్, గణితం ఉపాధ్యాయులు, మల్లికార్జున్, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్ధిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## యువ శాస్త్రవేత్తను కోల్పోవడం బాధాకరం

### బిజెపి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్

కారేపల్లి, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త :
భావితరాలకు ఆదర్శప్రాయంగా నిలిచే యువ శాస్త్రవేత్తను కోల్పోవడం బాధాకరమని, ఆ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని వేడుకుంటున్నట్లు భారతీయ జనతా పార్టీ మల్కాజిగిరి ఎంపీ ఈ టల రాజేందర్ అన్నారు. శుక్రవారం సింగరేణి మండలం గంగారం తండకు చేరుకున్న రాజేందర్ ఆకేరు వాగు వరద ఉధృతిలో మృహాలో తిచెందిన ను నావత్ అశ్విని, మోతిలాల్ ల చిత్రపటానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. భాజపా ప్రభుత్వం తమ కుటుంబానికి అండాగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, హనుమకొండ మాజీ ఎమ్మెల్యే మారుతినేని ధర్మారావు, మహబూబాద్ జిల్లా అధ్యక్షులు వీవి రావు, భాజాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశం వెంకటేశ్వర్లు, సోషల్ జస్టిస్ ఎంపవర్మెంట్ కమిషన్ మెంబర్ తురకు నరసింహా, జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారు వెంకన్న, మండల అధ్యక్షులు మేకల మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## వైరా ఎమ్మెల్యే సారూ దుద్దిపూడి, చిన్న మునగాల రోడ్డుకు మోక్షం చూపరా

### మూడు కిలోమీటర్లకు ముప్పై ఏళ్ల నిరీక్షణ

### ఖమ్మం హైవేకు అతిచేరువలో ఉన్నా ప్రయాణసౌకర్యం కరువు

### వర్షానికి కొట్టుకు పోయిన ఆ కాస్త రోడ్డు

### రోడ్డు కోసం ఎనిమిది గ్రామాల ప్రజలు ఎదురు చూపు

కొణిజర్ల, , సెప్టెంబర్ 06, ప్రభాతవార్త :
మూడు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం కోసం ముప్పై ఏళ్లుగా ఎనిమిది గ్రామాలన ప్రజలు ఎదురుచూస్తున్నా కూడా కనికరం చూపని పాలకులు అధికారులు నిర్లక్ష్యం ఆ రోడ్డుదుస్థితి చూస్తే నిజమేనని నమ్మక తప్పదు అటువంటిది మరి ఎక్కడో కాదు ఖమ్మం కేంద్రానికి ఆనుకొని ఉన్న కొనిజర్ల మండల పరిధిలో దుద్దిపూడి చిన్న మునగాల గ్రామాల మధ్య నెలకొన్న రోడ్డు సమస్యపై ప్రభాత వార్త ప్రతినిధి ప్రత్యేక కథనం మండల పరిధిలో




గల ఖమ్మం వైరా ప్రధాన హైవే రోడ్డుకు ఆనుకొని ఉన్న దుద్దిపుడి గ్రామం నుండి చిన్న మునగాలకు రాకపోకలు కొనసాగించడానికి ప్రధాన దారి పూర్వం నుండి ఉండగా డానికి గత ప్రభుత్వం హయాంలో 2004 సంవత్సరంలో మెటల్ రోడ్డు నిర్మాణం చేపట్టాగా అటు తరువాత నుండి ఆరోడ్డుకు నేటి వరకు కూడా ఎటువంటి మరమ్మత్తులకు నోచుకోక అధ్వానంగా తమారై, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ప్రక్కనే ఉన్న పెద్దమునగాల చేరువుకు అలుగు పడి వాగు పొంగడంతో మూడు మీటర్ల మేర రోడ్డు కొట్టుకు పోయి వారం రోజులు గడుస్తున్నా కూడా పట్టించుకున్న అధికారులు, నాయకులు కూడా కురువైన దుస్థితి నెలకొంది ప్రధాన హైవే రోడ్డుకు ఆనుకొని మూడు కిలోమీటర్ల వరకు ఉన్న దుద్దిపూడి, చిన్న మునగాలకు రోడ్డు నిర్మాణాన్ని సంబంధిత అధికారులు, నాయకులు చేపడిటే ఆ ప్రక్కనే ఉన్న సుమారు ఎనిమిది గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం చాలా సులభతరమౌతుంది ఇట్టి సమస్యపై ఆయా గ్రామాల ప్రజలు ఎన్నో సార్లు జిల్లా నియోజకవర్గ స్థాయిలో అధికారులు నాయకులకు విన్నవించుకున్నా కూడా ఆ దిశగా ఆలోచన చేయకపోవడం గమనార్హం ఇట్టి రోడ్డుకు ఇలానే మహర్దశ చూకపోతే ఎనిమిది గ్రామాల ప్రజలు 15కిలోమీటర్ల వేరా ఖమ్మం, వైరా హైవే రోడ్డుకు చేరుకొనుటకు సూదూర ప్రయాణం కొనసాగించాల్సిన పరిస్థితిని ముప్పై ఏళ్లుగా ఎదుర్కొంటూనే ఉన్న దుస్థితి, కావున నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం, స్థానిక శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ జ్రలు ఎదుర్కొంటున్న ప్రధాన రోడ్డు సమస్యపై ద్రుష్టి సారించి, చోరవ తీసుకిని కేవలం మూడు కిలోమీటర్ల మేర ఉన్న దుద్దపూడి చిన్న మునగాలకు తారు రోడ్డు నిర్మాణం చేపట్టి మహర్దశ చూపి ఆయా గ్రామాల చిరకాల వాంఛ తీర్చడమే కాక చుట్టుప్రక్కలనున్న గ్రామాల ప్రజలకు కూడా ప్రయాణ సౌకర్యం కల్పించి ఆదుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## తుఫాన్ బాధిత కుటుంబాలను ఆదుకోవాలి.

కారేపల్లి, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త :
తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగాన్ని బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని శుక్రవారం సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ సింగరేణి మండల కార్యదర్శి వై ప్రకాష్ డిమాండ్ చేశారు. వరి,పత్తి, మిర్చి కూంగాయల వివిధ రకాల పంటలు వందలాది ఎకరాలలో దెబ్బతిని కొట్టుకొని పోయి ఇండ్లు కూడా దెబ్బతిన్నాయి. ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరిగిందనిదీనిని తక్షణమే ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన గుర్తించి పంటల సర్వే జరిపి నష్టపోయిన రైతాంగానికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని మండల తాసిల్దార్ ఎన్ సంపత్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు కోయిల శ్రీనివాస్, కావేటి నాగేశ్వరరావు, శివయ్య, లక్ష్మణ్, మంగీలాల్ పాల్గొన్నారు.






## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

వైరా, సెప్టెంబర్06,ప్రభాతవార్త:
విద్యార్థుల్లో చిన్ననాటి మంచి లక్షణాలు అలవడినట్లయితే వారరు భారత పౌరులుగా తీర్చిదిద్దబడతారని తద్వారా తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పేరు ప్రతిష్టలు తీసుకొని వస్తారని ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని




లయన్స్‌క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు కొల్లా రాంబాబు అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు సన్మానించి తల్లి తండ్రి తర్వాత గురువుకి ఎంతో ప్రాముఖ్యత ఇచ్చారని, ఆ విధంగా ఉపాధ్యాయులు కూడా కీషి చేయాలని ఆయన అనానరు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మరికంటి రాంగోపాల్, జిఎస్టీ కోఆర్డినేటర్ యు.శ్యామ్‌బాబు, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు, డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ ప్రభాకర్, మీల్స్ అండ్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, నూకల ప్రసాద్, డాక్టర్ కోటయ్య, ఏపూరి రాజారావు, కొమిరిశెట్టి శ్రీధర్, సంగిశెట్టి వెంకటేశ్వర్లు, కట్ల సురేష్, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేయగా ఉపాధ్యాయులు రాయల నాగేశ్వరరావు, దొడ్డా వరప్రసాద్, బోనాల వెంకటేశ్వర్లు, బండారు సరిత, సుధా సరస్వతి తదితరులు సన్మానం చేశారు.

## ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే నిజమైన దేవుని సేవ :డాక్టర్ గొల్లమందల నోవా

### వైరా చర్చ్ ఆఫ్ క్రైస్ట్ మిషన్ ఆధ్వర్యంలో వరద బాధితులకు భోజనం అందజేత

కొణిజర్ల, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త :
ఆపదలో ఉన్న వారిని ఆదుకొని సహాయం చేయడమే నిజమైన దేవుని సేవ అని డాక్టర్ గొల్లమందల నోవా అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మున్నేరు వరద ప్రవాహంతో ఖమ్మం పరిసర ప్రాంతాలు సర్వం కోల్పోయి, కన్నీళ్లమిగిల్చగా సాయం కోసం ఎదురుచూస్తున్న వారికి బాసటగా నిలిచేందుకు వైరా చర్చ్ ఆఫ్ క్రైస్ట్ మిషన్ టీమ్ సహకారంతో గురువారం సాయంత్రం భోజనాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వైరా చర్చ్ ఆఫ్ క్రైస్ట్ మిషన్ డైరెక్టర్ డాక్టర్ గొల్లమందల నోవా మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి చేతనైన సాయం అందించి ఆదుకోవడమే నిజమైన దేవుని సేవ అని, తెలిపి బాధితులందురూ వరద బాభత్సంతో సర్వసం కోల్పోవడమే కాక చివరికి ఆకలిని కూడా తీర్చుకోలేని దమ నియస్థితిలో ఉన్నారని, అంతటి విపత్కర స్థితిలో ఉన్న వారిని ప్రతి ఒక్కరూ ఆదుకొని మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చి, సహకరించిన స్థానిక యువకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ సభ్యులు సంగసాని శ్రీనివాస్, ఇస్నేపల్లి శ్రీనివాసరావు, ఐనాల శ్రీనివాసరావు, పాపగంటి నాగేశ్వరరావు సౌలు, జిమ్మన్న, కాంపల్లిపూర్యప్రకాష్, జాన్సన్, ఏసోబు, దావీదు, రామారావు తదితరులు పాల్గొన్నారు.






## మట్టి విగ్రహాలను పూజించండి ... పర్యావరణాన్ని పరిరక్షించండి

### ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన ఏసిపి

*సత్తుపల్లి, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:*

గణేష్ నవరాత్రుల సందర్భంగా వినాయక మండపాల్లో తొమ్మిది రోజుల పాటు నిర్వహించే గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు ప్రజలను కోరారు. సత్తుపల్లి కోదండ రామాలయంలో ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్‌ల ఆధ్వర్యంలో తయారు చేసిన మట్టి విగ్రహాలను శుక్రవారం గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విగ్రహాలను కల్లూరు ఏసీపీ రఘు చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఏసిపి రఘు మాట్లాడుతూ గ్రామాల్లో మరియు పట్టణాల్లో తొమ్మిది రోజుల పాటు మండపాల్లో గణేష్ విగ్రహాలను మట్టి తోచేసినవి ఏర్పాటు చేసుకొని పూజిస్తే పర్యావరణాన్ని పరిరక్షించినవారిమవుతామని అన్నారు. కొంతమంది ప్లాస్టర్‌పాలిస్ విగ్రహాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల పర్యావరణానికి ఇబ్బందులు కలుగుతాయని దీనిని దృష్టిలో ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను పూజించడం వల్ల అందరూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్ వారు ఉచితంగా 2 వేల మట్టి విగ్రహాలను పంపిణీ చేయడాన్ని ఆ సంఘాలను ఏసిపి రఘు ఈ సందర్భంగా అభినందించారు. ప్రతి సంవత్సరం మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని దీనిలో భాగంగా ఈ ఏడాది కూడా 2 వేల గణేష్ విగ్రహాలను పంచడం జరిగిందని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వందనపు సత్యనారాయణ అన్నారు. గత 14 సంవత్సరాలుగా తాము మట్టి విగ్రహాలను తయారు చేసి ప్రతి ఏడాది ఉచితంగా పంపిణీ చే యడం జరుగుతుందని అన్నారు. ఈనెల 14న తేదీన గణేష్ మండపం వద్ద మహాఅన్నప్రసాదం కార్యక్రమం నిర్వహిఒచబడుతుందని, ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున భక్తులు హాజరై అన్న ప్రసాదాలను స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు సోమిశెట్టి శ్రీధర్, వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ అధ్యక్షుడు పసుమర్తి గోపాలరావు, వాసవి క్లబ్ సెంట్రల్ నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ గంగిశెట్టి గంగాధర జగదీష్ కుమార్, వాసవి క్లబ్ నేషన్ జాయంట్ సెక్రటరీ పాలిశెట్టి శివకుమార్, ఉత్సవ కమిటీ కో కన్వీనర్ రతికంటి సత్యంబాబు, గుడిమెట్ల గాంధీ, గుడిమెట్ల సోమేశ్వరరావు, శ్రీనివాసరావు,గాదం శెట్టి సతీష్ కుమార్, గుడిమెట్ల రామకృష్ణ, చిట్లూరి నారాయణ గుప్తా, శర్మా, సన్ని ఆర్యవైశ్య సంఘం బాధ్యులు పాల్గొన్నవారిలో ఉన్నారు.



## మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

*కల్లూరు, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త*

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశానుసారం కల్లూరు మెయిన్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు, కెవి. ఆధ్వర్యంలో 180 మట్టి



వినాయక విగ్రహాల పంపిణీ చేశారు. అనంతరం మండల పరిధిలోని కిష్టయ్య బంజర గ్రామ పంచాయితీ పరిధిలోని విశ్వబ్రాహ్మణ కాలనీలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలే ఉపయోగించాలని, చెరువులను, పరిసరాలను కలుషితం అవ్వకుండా ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను పూజించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కిష్టయ్య బంజర ఆలయ కమిటీ సభ్యులు, హనుమతండా మాజీ సర్పంచ్ దారావత్ మోహన్ నాయక్, నోట్ కృష్ణారెడ్డి, పోటు సత్యం, రాజబోయిన శ్రీనివాసరావు, పొన్నూరు వెంకటేశ్వరరావు, తోట సుబ్బారావు, పసుపులేటి శ్రీనివాసరావు, తాండు రాములు, వైకుంఠపు శ్రీనివాసరావు, కుంచాల గురవయ్య, కుంచాల వీరయ్య, షేక్ ఇబ్రహీం, ధరావత్ శివనాయక్, దామాల దయాకర్, రామడగు పురుషోత్తమచారి, సత్తెనపల్లి శ్రీరాములు, ఎల్లంకి సూర్యం, కంభంపాటి పుల్లారావు, మాచర్ల శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడుగా మహేష్ కుమార్ గౌడ్ ఎంపిక

### హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే దంపతులు

*సత్తుపల్లి, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్‌ను అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ శుక్రవారం నియమిస్తున్నట్లు ఆదేశాలు జారీ చేశారు. గతంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కొనసాగిన ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి రెండు పదవులు ఉండటంతో బి. మహేష్ కుమార్ గౌడ్‌ను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఏఐసిసి నియమించడం జరిగింది. రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పగ్గాలు చేపట్టిన మహేష్ కుమార్ గౌడ్‌కు సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్రకాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లు అభినందనలు తెలియజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడిగా పని చేస్తున్న మహేష్ కుమార్ గౌడ్‌ను ఏఐసిసి అధినేత్రి సోనియా గాంధీ, ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ, ఏఐసిసి సెక్రటరీ వేణుగోపాల్ పిసిసి అధ్యక్షుడిగా నియమించడం వల్ల వారికి ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ దంపతులు అభినందనలు తెలియజేశారు.



## అంగన్‌వాడీ కేంద్రంలో శ్రీమంతాలు

*సత్తుపల్లి, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:*

పోషణ అభియాన్ మాసంలో భాగంగా సత్తుపల్లి ప్రాజెక్టు పరిధిలోని గంగారం, సత్తుపల్లి, సెక్టార్ల పరిధిలో నారాయణపురం, సదాశివునిపాలెం అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రాజెక్టు అధికారి కనకదుర్గ ఆధ్వర్యంలో



సూపర్‌వైజర్లు గంగాజలం, సుజాతలకు గర్భిణీస్త్రీలకు సీమంతాలు నిర్వహించారు. అనంతరం పోషణ అభియాన్ మాసోత్సవాల్లో భాగంగా ఆయా కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి పోషణ అభియాన్ పై తల్లులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందించే పోషకాహార పదార్థాలను తీసుకోవాలని సూచిస్తూ వారికి ఆరోగ్య జాగ్రత్తలపై సీడీపీవో కనకదుర్గ వివరించారు. కేంద్రాలకు వచ్చే చిన్న పిల్లల్లో బరువుల తూసి బరువు తక్కువగా ఉన్నటువంటి పిల్లందరికి బలవర్ధకమైన పోషక పదార్థాలను పిల్లలకు మరియు తల్లులకు అందించాలని ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లకు ప్రాజెక్టు అధికారి కనకదుర్గ, సూపర్ వైజర్లు గంగాజలం, సుజాతలు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ మాధురి, ఏఎన్ఎం సునీత, అంగన్వాడీ టీచర్లు సిరోమని, చిలకమ్మ, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణమాసం

*తల్లాడ, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త*

తల్లాడ ఎన్టీఆర్ నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ శైలజ ఆధ్వర్యంలో శుక్రవారం పోషణమాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సీహెచ్. నిర్మలజ్యోతి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలున్న ఆహారం అందించడమే అంగన్‌వాడీల లక్ష్యం అని అన్నారు. సెప్టెంబర్ 1 నుండి 30 వరకు అంగన్‌వాడీ సెంటర్లలో పోషణ మాసం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణీ శ్రీమంతం, ఆరు నెలల పాకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. తల్లాడ పిహెచ్‌సి నందు తల్లాడ పంచాయితీలోని అంగన్‌వాడీ కేంద్రాలలో తక్కువ బరువుతో ఉన్న పిల్లలను దగ్గరుండి సిడిపిఓ పిల్లలకు వైద్యులచే పరీక్షలు నిర్వహించి మందులు ఇప్పించారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ ఎండి. మహబూబ్ వలీ, సూపర్‌వైజర్ రోజా కరుణ, సత్యవతి, టీచర్ శైలజ, రాఫియా, ఎఎన్ఎం వీరకుమారి, ఆశ విజయలక్ష్మి, గ్రామంలోని తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



## సింగరేణిలో మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన పీవో

*సత్తుపల్లి, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:*

పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో కొత్తగూడెం సింగరేణి జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు ఆదేశాల ప్రకారం కిష్టారం ఓపెన్ కాస్టు పరిధిలోని ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రాజెక్టు అధికారి ఎంవి. నర్సింహరావు శుక్రవారం ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. మట్టితో చేసిన విగ్రహాలను పూజించడం వల్ల కాలుష్యాన్ని నివారించడమే కాకుండా పర్యావరణాన్ని పరిరక్షించిన వారిమవుతామని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను పూర్తిగా నిర్మూలించాలని ఈసందర్భంగా ప్రాజెక్టు అధికారి నర్సింహరావు కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి మేనేజర్ బాబు, రక్షణ అధికారి గోపి కిషోర్, ఏఐటియుసి నాయకులు భరణి, ఐఎన్‌టియుసీ నాయకులు బాలాజీ, వెల్ఫేర్ అధికారి విజయ్ సందీప్, ఉద్యోగులు పాల్గొన్నారు.



## లక్ష్య స్కూల్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణి

*పెనుబల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త*

వినాయక చవితి పండుగ సందర్భంగా మండల పరిధిలోని వియం. బంజర్ లక్ష్య టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం వినాయక మట్టి ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెనుబల్లి మండల తహశీల్దార్ ప్రతాప్, వి.ఎం. బంజర్ ఎస్ఐ కె. వెంకటేష్‌లు పాల్గొని పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం లక్ష్య టాలెంట్ స్కూల్ యాజమాన్యం తమ వంతు కృషిగా వినాయక మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసి పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ పాలగాని ఈశ్వర్, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు ఆచంటి శ్రీనివాసరావు, బెజవాడ చంటి, మిద్దె స్వామి తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ కూలీలకు రూ.12వేలు ఇవ్వాలి

### -మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి డిమాండ్

నేలకొండపల్లి, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త): వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.12వేలు ఆర్థిక సహాయంను వెంటనే అందచేయాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డిడిమాండ్ చేసారు. శుక్రవారం రాజారామ్‌పేట గ్రామ సిపిఎంశాఖ



మహసభ జరిగింది. తొలుత సిపిఎం జండాను గీత కార్మిక సంఘం జిల్లా నాయకుడు కట్టెకోల వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. అనంతరం గ్రామ సిపిఎంశాఖ అధ్యక్షుడు ముకరాల నరసింహరావు అధ్యక్షతన జరిగిన సభలో కేవి రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు రూ.12వేలుతో పాటు కౌలు రైతులకు రూ.15వేలు, మహిళలకు రూ. 2,500లు ఆర్థిక సహాయం, ఆసరా పెన్షన్‌ను రూ.4వేలు ఇవ్వనున్నట్లు ప్రకటించినా నేటి వరకు అమలు చేయడం లేదని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ సంపూర్ణ ంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. అర్హులైన పేదలకు రేషన్‌కార్డులు, ఇళ్ళ స్థలాలు, ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కంటు పుల్లయ్య, పోతనబోయిన పెరుమాళ్ళు, రాజేష్, కృష్ణారావు, సైదయ్య పాల్గొన్నారు.

## శౌర్యయాత్ర కళాజాతను జయప్రదం చేయండి

### -మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి పిలుపు

నేలకొండపల్లి, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త): అమరవీరుల పోరాట త్యాగాలను స్మరిస్తూ ఈ నెల 12,13వ తేదీలలో నేలకొండపల్లి మండలం నందు జరుగున్న శౌర్యయాత్ర కళాజాతాను జయప్రదం చేయాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. నేలకొండపలి ్ల లోని మండల సిపిఎం కార్యాలయం నందు శౌర్యయాత్ర కళాజాత కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి మాట్లాడుతూ శౌర్యయాత్ర పేరిట ప్రజానాట్య మండలి రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో అమరవీరుల స్ఫూర్తిని సందర్శిస్తూ ఈ నెల 1వ తేదీ నుంచి 17వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కళాజాత నిర్వహించనున్నారని ఆయన చెప్పారు. సాయుధ పోరాటంలో పాల్గొన్న అమరవీరుల త్యాగాలను, పోరాట చరిత్రను నేటి తరానికి అందించే బృహత్తర కార్యక్రమాన్ని ప్రజానాట్య మండలి చేపట్టిందని ఆయన చెప్పారు. ఈ శౌర్యయాత్రలో సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించిన ఉమ్మడి కమ్యునిస్టులు పాల్గొనాలని ఆయన చెప్పారు. కమ్యునిస్టుల వీరోచిత పోరాట త్యాగాల చరిత్రను కొందరు వక్రీకరించి వక్రభాష్యం చెప్పేందుకు కుట్ర జరుగుతుందన్నారు. అట్టి కుట్ర ప్రయత్నాలను త్రిప్పి కొట్టేందుకు కళారూపాల ప్రదర్శనతో ఈ కళాజాత కొనసాగిస్తున్నట్లు ఆయన చెప్పారు. అభ్యుదయవాదులు, ప్రజాస్వామ్యవాదులు, తెలంగాణ బిడ్డలు అందరూ ఈ కళాజాతాలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు నామా లక్ష్మీనారాయణ, వేముల సదానంద్, సిపిఎం మండల నాయకులు ఏటుకూరి రామారావు, మారుతి కొండలరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ మండల పాల వద్ద డిజేలకు పర్మీషన్ లేదు

### -ఎస్సై పి.సంతోష్ వెల్లడి

నేలకొండపల్లి, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త): గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గణపతి మండపాల వద్ద ఏర్పాటు చేసే డిజేలకు పర్మీషన్ లేదని నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి నందు విలేకరులతో ఎస్సై పి.సంతోష్ మాట్లాడుతూ నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసే గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీస్‌శాఖ తరుపున ఆయన పలు సూచనలు చేసారు. గణేష్ మండపాలకు తప్పని సరిగా పోలీస్ పర్మీషన్ తీసుకోవాలని, రోడ్ల పై వాహనాలకు అడ్డంగా గణేష్ మండపాలను ఏర్పాటు చేయవద్దని, వర్షాకాలం దృష్ట్యా క్వాలిటీ వైర్లతో విద్యుత్ కనక్షన్‌లను ఏర్పాటు చేసుకోవాలని, గణేష్ మండపాల వద్ద



తప్పని సరిగా ముగ్గురు కమిటీ సభ్యులు ఉండాలని, రాత్రి 10గంటల తర్వాత లౌడ్ స్పీకర్‌లకు అనుమతి లేదన్నారు. అలాగే, మండపాల వద్ద 2బాక్ ్స టైప్ స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేయాలని, విద్యుత్ కనక్షన్‌లను తప్పని సరిగా తీసుకోవాలని, ఊరేగింపు సమయంలో ఎటువంటి బాణాసంచా ఉపయోగించరాదన్నారు. ఎటువంటి ప్రమాద సంఘటనలు జరిగినా వెంటనే పోలీసు వారికి 100 డయల్‌కు సమాచారం ఇవ్వాలని, ఎటువంటి గొడవలు జరిగినా పూర్తిగా కమిటి సభ్యులు బాధ్యులుగా చేసి వారి పై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## మట్టి వినాయకులతో పర్యావరణను కాపాడండి

నేలకొండపల్లి, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త): ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించి పర్యావరణంను




కాపాడాలని భక్తరామదాసు సర్వీస్ సొసైటి అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాసరావు, కార్యదర్శి తెల్లగొర్ల చినలింగస్వామి వెల్లడించారు. శు క్రవారం నేలకొండపల్లి నందు భక్తరామదాసు సర్వీస్ సొసైటి ఆధ్య ర్యంలో భక్తులకు మట్టి విగ్రహలను వారు పంపిణీ చేసారు. ఈ కార్య క్రమంలో భక్తరామదాసు సర్వీస్ సొసైటి కోశాధికారి దండ రవీంద్రబాబు, సభ్యులు కొత్త రమేష్, నంచర్ల దేవీప్రసాదు, నెల్లూరి వీరబాబు, కనపర్తి కోటేశ్వరరావు, వాసం లక్ష్మయ్య, బోనగిరి యుగంధర్, మేళ్ళచెరువు సర్వే శ్వరరావు, ఎర్ర సైదయ్య, వల్లంచెట్ల భాస్కరరావు, గంజికుంట్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గొట్టుపర్తి కృష్ణకుమారి మృతి

### సంతాపం వ్యక్తం చేసిన కామేపల్లి అవధూతేంద్ర భక్త మండలి

కామేపల్లి, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త): కామేపల్లి అవధూతేంద్ర భక్తమండలి సభ్యులు, సంగీత వాయిద్య కళాకారుడు గొట్టుపర్తి నాగభూషణరావు (తెల్లబాబు) సతీమణి కృష్ణకుమారి శుక్రవారం మృతి చెందారు.గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ



చికిత్స పొందుతూ మృతి చెందారు.ఆమె మృతి పట్ల భక్త మండలి అధ్య క్షులు గొట్టుపర్తి శివాజీ, సభ్యులు, గ్రామ పెద్దలు మహంకాళి రామనరసయ్య, మాజీ సర్పంచులు, రాజకీయ ప్రముఖులు, గ్రామస్తులు తీవ్ర సంతాపాన్ని వారి కుటు ంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు .ఆమె మృతదేహం పై పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. నాగభూషణరావు కుటుంబాన్ని మరామర్శించి మనోధైర్యం కల్పించారు.




## తుఫాను వలన నష్టపోయిన రైతాంగాన్ని, బాధితులను ఆదుకోవాలి

### సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ

కామేపల్లి, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త): గత వారం రోజులుగా కురిసిన వర్షాల వలన జిల్లా వ్యాప్తంగా వరదలు ఉధృతంగా వచ్చి ప్రాణ, పంట, ఆస్తి నష్టాలు జరిగాయని,తుఫాను వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని కామేపల్లి తహసీల్దార్ సిహెచ్ సుధాకర్ కు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడారు.కామేపల్లి మండలంలో బుగ్గవాగు,



నిమ్మవాగు పొంగిపొర్లి మిర్చి, వరి, పత్తి పైర్లు నీట మునిగి దెబ్బ తిన్నాయన్నారు.అనేక చెరువులు అలుగులు కొట్టుకొని పోయాయన్నారు. మండల వ్యాప్తంగా పంట నష్ట సర్వేను వెంటనే చేపట్టాలని,ఆహార పంటలకు ఎకరాకు 25000, వాణిజ్య పంటలకు ఎకరాకు 50 వేలు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆస్తి నష్టం జరిగిన వారికి ఆస్తి నష్టం అంచనా వేసి తగిన పరిహారం అందించాలని, ఇల్లు కూలిపోయిన వారికి ఇండ్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.మండల వ్యాప్తంగా చెరువులు అలుగులు కొట్టుకొనిపోయినందున మత్స్యశాఖ సంఘాల వారికి నష్టం జరిగిందని వాటిని కూడా అంచనా వేసి నష్టపరిహారం అందించాలన్నారు.వెంటనే సమగ్రమైన సర్వే నిర్వహించాలని తహసీల్దార్‌కు విన్నవించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కామేపల్లి సబ్ డివిజన్ నాయకులు కోలా అప్పారావు, ఆంగోతు లాలు, కోలా దర్గయ్య, గుగులోత్ భీమ్ సింగ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడు అంబడిపూడి రంగయ్య కుటుంబాన్ని పరామర్శించిన

### డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్

కామేపల్లి, సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మృతి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ వార్డు మెంబర్ అంబడిపూడి రంగయ్య చిత్రపటానికి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ శుక్రవారం పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.వారి మరణం గ్రామ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, వ్యక్తిగతంగా తనకు అనేక సలహాలు ఇచ్చి ముందుకు నడిపించిన వ్యక్తి అని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.మీకు నేనున్నానంటూ భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వారి కుమారులు అంబడిపూడి సుధాకర్, ఎస్‌కె ఫత్తే మహమ్మద్, వల్లం కొండ బ్రహ్మం, బోడేపుడి కృష్ణయ్య, గుంటుపల్లి శోభన్ బాబు, బానోతు నరసింహ నాయక్, అంబడిపూడి వెంకటేశ్వర్లు, తోటకూరి భద్రయ్య,అంబటిపూడి ప్రభాకర్, అంబడపూడి అప్పయ్య,అంబటిపూడి సత్యం, బొగ్గారపు రామచంద్రయ్య,జక్కంపూడి వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, శీలం పుల్లయ్య,నాగండ్ల జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.



# ముంపు ప్రాంతాల్లో పర్యటించిన విహెచ్



**బాధితులకు అండగా ఉంటామని హామీ**

**నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో విహెచ్ పర్యటన**

**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**
మాజీ పార్లమెంటు సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి.హనుమంతరావు శుక్రవారం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్‌తో కలిసి మున్నేటి పరీవాహక ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ముంపునకు గురైన వరద బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాలేరు, ఖమ్మం, మధిర నియోజకవర్గంలో ఆయన కలియ తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కూసుమంచి మండలం నాయకన్‌గూడెం గ్రామంలో వరద తాకిడికి కొట్టుకుపోయిన యాకుబ్ సైదాబి కుటుంబాన్ని పరామర్శించి వారికి 50వేల రూపాయలు ఆర్దిక సాయం అందించారు. ప్రభుత్వం నుండి అందాల్సిన సాయాన్ని త్వరగా అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వి.హనుమంతరావు మాట్లాడుతూ అనుకోని ఉపద్రవం వల్ల ఖమ్మం జిల్లా అంతా అతలాకుతలం అయిందని ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తుంటే తాను ఎంతో చలించి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు ఎవరూ అధైర్యపడొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అండగా ఉంటుందన్నారు. జిల్లాలో ఇప్పటికే ముగ్గురు మంత్రులు నిద్రాహారాలు మాని ముంపు ప్రాంత వాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నార న్నారు. డిప్యూటీ సీఎం, ముఖ్యమంత్రి వేరే పర్యటనలో ఉండి కూడా ఖమ్మం జిల్లా సమాచారం అందగానే హుటాహుటిన ఖమ్మంకు బయలుదేరి వచ్చి అధికారులతో వరదలపై సమీక్ష నిర్వహించారని తెలియజేశారు. ప్రభుత్వం ముందు చూపుతో ఉండబట్టే అంత పెద్ద మొత్తంలో వరదలు వచ్చినా ప్రజలను కాపాడగలిగారని తెలిపారు. ప్రభుత్వానికి సహకరించిన ప్రభుత్వ ఉద్యోగులకు, ఎప్పటికప్పుడు సమాచారాన్ని ప్రజలకు తెలియజేసిన మీడియా మిత్రులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. గత ముఖ్యమంత్రికి ఖమ్మం జిల్లా పర్యటన అంటేనే జ్వరం వచ్చేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి మాత్రం పదవి చేపట్టిన అనతికాలంలోనే రెండు మూడు సార్లు ఖమ్మం పర్యటించి సమీక్షలు నిర్వహించారని తెలియజేశారు. స్వతహాగా ముఖ్యమంత్రే ముంపు ప్రాంతాల్లో పర్యటించి బాధితుల కష్టాలను చూశారని వారి సమస్యలకు త్వరగా పరిష్కారం దొరుకుతుందని స్పష్టం చేశారు. బాధితులు ఎవరూ అధైర్యపడకుండా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా ఉంటుందన్నారు. అనంతరం నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ మానవతా దృక్పదంతో ప్రతి ఒక్కరూ ముంపు బాధితులకు అండగా నిలవాలని సూచించారు. ప్రకృతి ప్రకోపం మూలన పాలేరు,ఖమ్మం, మధిర, మున్నేరు పరిసర ప్రాంతాల ప్రజలు నిరాశ్రయులయ్యారని కాంగ్రెస్ పార్టీ వారికి అన్ని విదాల అండగా ఉంటుందన్నారు. ముఖ్యమంత్రే స్వయంగా సమీక్షలు నిర్వహిస్తున్నారని ఎప్పటికప్పుడు ఖమ్మం పరిసరాలను తెలుసుకుంటున్నారన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అలుపెరగక శ్రమిస్తున్నారని రూ.600కోట్ల రూపాయలతో మున్నేరుకు కరకట్ట కట్టడానికి వ్యూహాలు రచిస్తున్నారని తెలిపారు. నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్యర్యంలో పాలేరు నియోజకవర్గంలో పెద్దతండ, నాయుడుపేట, సారధినగర్, బొక్కలగడ్డ, మోతెనగర్, ప్రకాష్‌నగర్ ప్రాంతాల్లో నిత్యావసర వస్తువులతో పాటు దుస్తులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ముంపు బాధితులకు అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## ప్రకాశ్‌నగర్ మున్నేరు బ్రిడ్జిపై రాకపోకలు బంద్

**- గోడ నిర్మించి ఆరు నెలలు నిలిపివేత**

**- ట్రాఫిక్ సీఐ మోహన్‌బాబు వెల్లడి**

**క్రైమ్ ఖమ్మం సెప్టెంబర్ 06, ప్రభాతవార్త :**
ఖమ్మం పోలీస్ కమీషనరేట్‌కు కూత వేటు దూరంలో వున్న ప్రకాశ్‌నగర్ మున్నేరు బ్రిడ్జి వరదల తాకిడికి పిల్లర్లు సైతం దెబ్బతినడంతో ముందస్తుగా ప్రమాదాన్ని గుర్తించి శుక్రవారం ఈ మార్గంలో రాకపోకలు బంద్ చేశామని ట్రాఫిక్ సిఐ మోహన్‌బాబు వెల్లడించారు. అకాల వర్షాల కారణంగా బ్రిడ్జికి మరమ్మత్తులు ప్రారంభించిన నేపథ్యంలో రాకపోకలకు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గోడ నిర్మించి ఆరు నెలల పాటు నిలిపివేసినట్లు పేర్కొన్నారు. పరిసర ప్రాంతాల ప్రజలు పోలీసు సూచనలు పరిగణలోకి తీసుకొని సహకరించాలని, ఈ మేరకు ట్రాఫిక్ నగరంలోని రాపర్తినగర్, కరుణగిరి వంతెనలపై అనుమతిస్తున్నామని పోలీసుల సూచనలు పాటిస్తు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఎంపీ రఘురాంరెడ్డి

**అందరికి అండగా ఉంటామని అభయం**

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**



ఇటీవల ఆకేరు వాగు ఉప్పొంగి ఖమ్మం రూరల్ మండలం కస్నాతండా ప్రజలు తీవ్రంగా నష్టపోగా ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి శుక్రవారం నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. బియ్యం, ఉల్లిగడ్డలు, పప్పు, కారం, వంటనూనె, టిపోడి, పెస్టు, బ్రష్, జెట్ కాయిల్స్ దుప్పట్లతో కూడిన సంచులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ అనుకోని వరద విపత్తులో ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారని, వారందరికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరుస్తామని తెలిపారు. వ్యక్తిగతంగా తాను కూడా సహాయ, సహకారాలు అందిస్తానని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తుళ్లూరి బ్రహ్మయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నాయకులు బానోతు పాపానాయక్, యువజన నేత బానోతు ఉత్తేజ్ తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణకవచాలంకరణలో దర్శనమిచ్చిన రామయ్య

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శుక్రవారం స్వామి వారు స్వర్ణకవచాలతో లక్ష్మణ సమేత సీతారామచంద్రమూర్తి అయ్యి దర్శనం ఇచ్చారు. ముందుగా ఆలయ అర్చకులు తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధాన సేవాకాలం, అభిషేకం, నిత్యబలిహరణ తదితర నిత్యపూజాధి కార్యక్రమాలు యధావిధిగా జరిపారు. తదుపరి బేడామండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కళ్యాణ వేదికపై స్వామి వారికి నిత్య కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయానికి అనుబంధ ఆలయమైన ఆంజనేయ స్వామి వారికి, అమ్మవారికి కూడా స్వర్ణకవచాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్ధప్రసాదాలు స్వీకరించారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో అదనపు కలెక్టర్ విస్తృత పర్యటన





**ఖమ్మం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**
ఖమ్మం వరద ప్రభావిత ప్రాంతాల్లో అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ విస్తృతంగా ప్రకటించారు. వరదల వల్ల వీధులు బురదమయంగా మారాయి. విద్యుత్ సమస్య తీవ్రంగా ఉంది. తాగునీరు ఇతర అవసరాలకు వినియోగించే నీటిని బాధితులకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగులు సిబ్బంది ఎప్పటికప్పుడు స్పందించి మెరుగైన సేవలు అందించాలని ఎవరు కూడా నిర్లక్ష్యం వహించరాదని పేర్కొన్నారు. ఖమ్మం వరద ప్రభావిత ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి కిందిస్థాయి అధికారులను అదనపు కలెక్టర్ అప్రమత్తం చేశారు. సాదారణ పరిస్థితులు వచ్చే వరకు ఎవరు కూడా అలసత్వం వహించకూడదని మీకు కేటాయించిన విధులు సక్రమంగా నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మలేరియా, ఫైలేరియా రాష్ట్ర అదనపు సంచాలకులు అమర్‌సింగ్ నాయక్**

**ఖమ్మం,సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**



మలేరియా,ఫైలేరియా రాష్ట్ర అదనపు సంచాలకులు డాక్టర్ అమర్‌సింగ్ నాయక్, ఖమ్మం జిల్లాలో ఆకస్మికంగా పర్యటించి తిరుమలాయపాలెం, జల్లెపల్లి గ్రామాలలో ఆరోగ్య సేవలను, జ్వరాల సర్వేలను పర్యవేక్షించారు. ఆస్పత్రిని సందర్శించి రక్త పరీక్షల ల్యాబ్ వివరాలను పరిశీలించి, ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం వరద ముంపు ప్రాంతాలు మంచికంటినగర్, రాంలీలా సహాయక కేంద్రంలో పర్యటించి ప్రజలకు అందుతున్న వైద్య సేవలు పర్యవేక్షించారు.అనంతరం డిఎంఅండ్‌హెచ్‌వో కార్యాలయంను సందర్శించి జిల్లాలోని వైద్యాదికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించి సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్య లేకుండా వైద్య ఆరోగ్య సిబ్బంది వైద్యాదికారులు చూడాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌వో డా.వి.సుబ్బారావు, డిప్యూటీ డిఎంహెచ్‌వో డా.సైదులు, డా.సీతారాం,ప్రోగ్రాం అధికారులు డా.రామారావు, డా.వెంకటరమణ,డా.చందునాయక్ పాల్గొన్నారు.